16లో..

## విద్యార్థులకు ఇంగ్లీష్ భాష నేర్పడమే లక్ష్యం



మంత్రి సీతక్క




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 12, మార్చి 2025 | 16 పేజీలు




2 లో..



## అభివృద్ధి దిశగా
# దత్తత గ్రామం

రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలి

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు...

**ములుగు జిల్లా ప్రభాత వార్త :** దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం, బిర్సా ముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, రూ.7,84,700 ల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, రూ.7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రిమోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు.

**రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం..**

గవర్నర్ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ.. ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం అని పేర్కొన్నారు.





## ఎస్పీఆర్ పాఠశాలను ఆకస్మిక
# తనిఖీచేసిన ఎంఈవో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : సంవత్సరాల తరబడి ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్న విషయమై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు మేరకు "వార్త" జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మండల అధికారులు ఎస్పీఆర్ పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి పి.విష్ణుమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనగామ జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఎలాంటి అనుమతులు లేకుండానే యధేచ్ఛగా అధికారుల అండదండలతో ఏళ్లతరబడి కొనసాగించడంపట్ల అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందని, ఈవిషయమై జనగామ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్పీఆర్ పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేకున్నా గత 15సంవత్సరాల నుంచి నడుపుతున్నారని, గ్రీవెన్స్‌లో జనగామ జిల్లా





2 లో..

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు రైతుల తరపున వినతిపత్రం అందజేసిన . కొర్స. నర్సింహా మూర్తి..

విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి సూచించిన గవర్నర్..

గవర్నర్ ఆదేశాలలో ఆర్గనైజర్ లపై కఠిన చర్యలకు అడుగులు పడేనా...?

లో..



# నెరవేరిన దశాబ్దాల కల

### తాడిచర్ల భూపాలపల్లి రహదారికి రూ.33.70 నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ

మల్హార్ రావు, మార్చి 11, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రజల చిరకాల కోరిక నేటికీ నెరవేరింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పేరు చెబితేనే ఉలిక్కిపడే తీవ్ర నక్సలు ప్రభావితం మండలం గా పేరు పొందిన తాడిచర్ల. చుట్టూ నాలుగు వైపుల నీటితో వర్షాకాలం వచ్చిందంటే జలదిబ్బంధంలో కొనసాగే తాడిచర్ల రోజులు గడిచే కొద్దీ బాహ్య ప్రపంచంతో సంబంధాలు మెరుగుపడుతూ ఇప్పుడిప్పుడే ప్రభుత్వ కార్యాలయాలు, సమాచార వ్యవస్థ మెరుగుపడి ముందుకు సాగుతున్న తరుణంలో జిల్లా కేంద్రమైన భూపాలపల్లి పట్టణానికి దూర భారాన్ని తగ్గిస్తూ కిషన్ రావు పల్లి మీదుగా అడవి ప్రాంతం గుండా డబల్ రోడ్డు నిర్మాణానికి 33.70 కోట్ల నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో ఎప్పుడెప్పుడా అని మండల ప్రజలు కలలు కంటున్న రోజు రానే వచ్చింది. జిల్లా కేంద్రమైన భూపాలపల్లికి కాటారం మీదుగా వెళ్లాలంటే 50 కిలోమీటర్ల దూరం ..

2 లో..





## గవర్నర్ వద్ద
# మొక్కజొన్న రైతుల ఆవేదన

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త:** ఏజెన్సీలో బహుళ జాతి విత్తన ఉత్పత్తి మొక్క జొన్న దందాలో ఆర్గనైజరుల వలన గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆదివాసి నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో తమ గోడు వెల్లబోసుకున్నారు. రెక్కాడితే గాని డొక్కనిండని తమ బతుకులు తమ సొంత పొలాల్లోనే, విత్తన ఉత్పత్తి కంపెనీల ఆర్గనైజర్ల కుటిలయత్నాలతో కూలీలుగా మారిన వైనంపై కన్నీటి పర్యంతమయ్యారు.

# అభివృద్ధి దిశగా దత్తత గ్రామం

మొదటిపేజీ తరువాయి

అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషమని ఆయన అన్నారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని, ఇక్కడ తయారయ్యే కారానికి మంచి రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఇక్కడ తయారైన కారానికి బాగా మంచి గుర్తింపు రావాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రంలో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరూ ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. దేశానికి కొండపర్తి గ్రామం మోడల్ గా కావాలని పేర్కొన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ శబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు.

### మారుమూల కుగ్రామాన్ని దత్తత తీసుకోవడం అభినందనీయం..



ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో ఉన్న ప్రాంతమని రవాణా సౌకర్యం కూడా లేని గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. ఈ గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారని తెలిపారు. రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని ఆమె తెలిపారు.





### పర్యావరణ పరిరక్షణ గ్రామంగా తీర్చిదిద్దాలి..

గవర్నర్ కార్యాలయ ప్రధాన కార్యదర్శి దాన.కిషోర్ మాట్లాడుతూ.. ఈ గ్రామంలో పర్యటించాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ గ్రామంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కోటి 50 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చిన్న గ్రామమైనప్పటికి అభివృద్ధి చేయాలని పర్యావరణ పరిరక్షణ గ్రామంగా తీర్చిదిద్దాలని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రతి కుటుంబానికి ఆదాయం రావాలని సంకల్పంతో ఈ గ్రామం అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడ తయారవుతున్న కారం, పసుపు, మసాలా దినుసుల యూనిట్ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు.

హైదరాబాదులో మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గవర్నర్ తీసుకున్న ఏడు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి పాటుపడే సంస్థలకు రాష్ట్రవ్యాప్తంగా అవార్డులు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### అభివృద్ధి దిశగా కొండపర్తి గ్రామం..

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ.. ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది జనాభా కలిగిన ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ దత్తత తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి ఈ గ్రామం అభివృద్ధిలో ముందుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఈ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 7 కమ్యూనిటి బోర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏడిసి మేజర్ అమన్ కుండు, గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవిచందర్, లచ్చు పటేల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## ఎస్పీఆర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసిన ఎంఈవో..

మొదటిపేజీ తరువాయి

లింగాలఘణపురం మండలం నవాబుపేటకు చెందిన తీగల సిద్దుగౌడ్ చేసిన ఫిర్యాదుతో "వార్త" జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మండల ఎంఈవో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా, తనిఖీ అధికారి మండల విద్యాశాఖ అధికారి విష్ణుమూర్తి మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించి కరస్పాండెంట్ అందుబాటులో లేడని, ఇన్నిసంవత్సరాలుగా అన్ని అనుమతులు ఉన్నాయనే అనుకున్నాము. కానీ ఎస్పీఆర్ పాఠశాల కరస్పాండెంట్ లేకపోవడంపట్ల తిరిగి పాఠశాలను సందర్శించి పాఠశాలకు గల అనుమతులను సేకరిస్తామని తెలిపారు. అదేవిధంగా జనగామ పట్టణంలోని ఉడుముల హాస్పటల్ ప్రాంగణంలోని వ్యవసాయ భూమిలో ఎలాంటి అనుమతులు లేకున్నా.. పట్టా పాస్‌బుక్, నాలా కన్వర్షన్‌లేకుండానే స్థానిక నెల్లుట్ల గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో నిర్మించిన అతిపెద్ద భవంతి నిర్మాణంపట్ల వివరణ కోరగా అసలు ఆ భవన నిర్మాణానికి సంబంధించి ఎలాంటి అవగాహన లేకపోవడం గమనార్హం.

**- అక్రమ నిర్మాణాలను అడ్డుకునేదెవరు అనే "వార్త" పై ఎక్స్ ట్విట్టర్‌లో పోస్ట్..:**

మమ్మల్ని అడ్డుకునే మగాడు ఎవడు అనే శీర్షికన "వార్త" జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి గాను జనగామ పట్టణానికి చెందిన సిద్దం శివకుమార్ అనే వ్యక్తి ఎక్స్ ట్విట్టర్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీ తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే సీతక్కకు తెలిపారు. కాగా, ఈసంఘటనపట్ల వారి స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## గవర్నర్ వద్ద మొక్కజొన్న రైతుల ఆవేదన

మొదటిపేజీ తరువాయి

చిల్లర కొట్టు చిన్న పుస్తకాలలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధ వడ్డీ వ్యాపారపు చిక్కుల లెక్కలలో చిక్కి విలవిలలాడుతున్న తమ కన్నీటి ఘోష గవర్నర్ కి విన్నవించారు. మొక్కజొన్న విత్తన సాగు చేసి నష్టపోయిన రైతుల పక్షాన ఆది నుంచి పోరాడుతున్న ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రైతులు నష్టపోయిన వైనంపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు కులంకషంగా వివరించారు.

ఈ సందర్భంగా ఏఎన్ఎస్ వ్యవస్థాపకరాష్ట్ర అధ్యక్షులు నరసింహామూర్తి మాట్లాడుతూ ములుగు జిల్లాలో ప్రభుత్వం, అధికారులు తమ విధులు సరిగా నిర్వర్తించక పోవడం కారణంగానే ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అనుమతులు లేని విదేశీ విత్తన కంపెనీలు అన్నదాతలను మోసం చేస్తున్నాయని అన్నారు. రైతులతో పాటు వెళ్లి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కొండపర్తి గ్రామంలో కలిసి వినతిపత్రం అందజేశారు. బహుళజాతి విదేశీ విత్తన మొక్కజొన్న కంపెనీలు, మారుమూల ఏజెన్సీ గ్రామాలలో అమాయకులు, నిరక్షరాశులైనా ఆదివాసి గిరిజన రైతులను ఎంచుకొని రైతుల చేత గుట్టు చప్పుడు కాకుండా ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా ములుగు జిల్లాలో బహుళ జాతి కంపెనీల పేరు చెప్పుకొని మొక్కజొన్న విత్తన సాగు చేపిస్తున్నారని గవర్నర్ కు తెలిపారు. స్థానిక గిరిజనుల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని, విత్తన ఉత్పత్తి చట్టాలు, ఏజెన్సీ చట్టాలను విస్మరించి చట్ట విరుద్ధంగా ఆర్గనైజర్లుగా వ్యవహారిస్తూ కంపెనీలను ఏజెన్సీ ప్రాంతానికి తీసుకొచ్చి రైతులను కోట్ల రూపాయల మేరకు మోసం చేస్తున్నారని రైతులు ప్రకటనలో పేర్కొంటుంన్నారు. అధిక దిగుబడులు వస్తాయని, ధరలు అధికంగా ఇస్తామని ఒప్పంద వ్యవసాయం అని గిరిజన రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని వివరించారు. పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఆర్గనైజర్లు, కంపెనీలు ముందుకు రావడం లేదన్నారు. రైతులకు ఒప్పంద వ్యవసాయం అని చెప్పి ఎటువంటి ఒప్పంద పత్రాలు ఇవ్వలేదని రైతులు గవర్నర్ ముందు వాపోయారు. కంపెనీ టన్నుకు కల్పించే మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదన్నారు. కంపెనీతో చీకటి ఒప్పందం చేసుకున్న ఆర్గనైజర్లు, అసలు ధర రైతులకు ఇవ్వడం లేదన్నారు. దీనితో రైతులు లక్షల రూపాయలు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్గనైజర్ల దగ్గర కూలీలుగా మారుతున్నారన్నారు. మొక్కజొన్న విత్తనాలు సాగు చేసి నష్టపోయిన గిరిజన రైతులు, విత్తనాలు అందజేసిన ఆర్గనైజర్ లను నష్టపరిహారం ఇవ్వమని అడిగితే, మొక్కజొన్న సాగుకు పెట్టిన పెట్టుబడి అప్పులు కట్టమని బెదిరిస్తున్నట్లు గవర్నర్ దృష్టి కి తీసుకెళ్లారు. ముందుగా ఆర్గనైజర్ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు రైతులు తెలిపారు. మొక్కజొన్న చేనులో పని చేసిన కూలీలకు, పొట్టలు తిన్న రైతులకు పక్షవాతం వచ్చి మంచం పట్టినారనిఆవేదన వ్యక్తం చేసారు. జన్యు మార్పిడి విత్తనాల సాగు చేస్తూ ఉన్నట్టు రైతులు అనుమానం వ్యక్తం చేసారు. సమగ్ర విచారణ చేపట్టి రైతులను మోసం చేసిన మొక్కజొన్న కంపెనీల పైన, సంబంధిత ఆర్గనైజర్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని గవర్నర్ కలెక్టర్ దివాకర టి.ఎస్ కు సూచించినట్లు తెలిపారు. సమస్య సత్వరమే పరిష్కారం అవుతుందని, రైతులకు న్యాయం జరుగుతుందని గవర్నర్ హామీ ఇచ్చారన్నారని రైతులు ఈ సందర్భంగా తెలియజేసారు. పాయం రాంబాబు, నాగుల ప్రవీణ్, లేకం మధు, మిచ్చా ధన, అట్టం సారయ్య, మిచ్చా వెంకటరమణ తదితర రైతులు పాల్గొన్నారు..

# జాతీయ రహదారిపై కారు,ద్విచక్ర వాహనం ఢీ

**-యువకుడి మృతి,మరో**

**యువకుడికి తీవ్ర గాయాలు**

నల్లబెల్లి, మార్చి 11, ప్రభాతవార్త

జాతీయ రహదారిపై కారు,ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెంది మరో యువకుడు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గుండ్లపాడ్ జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన మడుగుల రజిత,శ్రీనివాస్ దంపతులకు కుమారుడు మడుగుల అజయ్(22) తన స్నేహితుడు జన్ను అజయ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై నారక్కపేట నుండి నల్లబెల్లి మండల



కేంద్రం వైపు వెళ్తుండగా జాతీయ రహదారిపై గుండ్లపాడ్ స్టేజ్ వద్దకు రాగానే ఏపీ 23 జి 3666 నెంబర్ గల కారు అజాగ్రత్తగా అతివేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.దీంతో మడుగుల అజయ్ అనే యువ



కుడు అక్కడికక్కడే మృతి చెందగా జన్ను అజయ్ అనే మరో యువకుడికి తీవ్ర గాయాలు అవ్వడంతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో స్థానికులు చికిత్స నిమిత్తం 108 ద్వారా ఆసు పత్రికి తరలించారు.మృతిని తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.యువకుడి మృతితో నారక్కపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

దుగ్గొండి, మార్చి 11, ప్రభాతవార్త



మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరి చేయాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం సంఘం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ బిఆర్ఎస్ పార్టీ భవనంలో శాసనమండలి ప్రతిపక్ష నేత ఏరుకొండ సిరికొండ మధుసూదన చారి, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళవారం కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నా 2019 నుండి 2024 వరకు గ్రామంలో అభివృద్ది పనులు చేశామన్నారు. ఇప్పటి వరకు మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించలేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు అప్పులు తెచ్చి చేశామన్నారు. సర్పంచ్‌ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో జీవితాలు చిన్నాబిన్నం అయ్యాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. జిల్లా సర్పంచ్‌ల జాతీయ నాయకులు మోడెం విద్యాసాగర్, అధ్యక్షులు యాదయ్యగౌడ్, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కోశాధికారి కోడూరి నవీన్‌గౌడ్, సహాయ కార్యదర్శి నెమల్లి సుభాష్‌గౌడ్, మెడబోయిన గణేష్‌ముదిరాజ్, వెంకటాపురం రాజేందర్, కార్యదర్శులు కిమబోయిన మల్లయ్య, సముద్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారం మండల కేంద్రంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు

మహాముత్తారం, మార్చి 11, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పంగ రాజయ్య మాదిగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ప్రారంభం కాగా పంగ రాజయ్య మాదిగ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల పట్ల చూపుతున్న వివక్షను మార్చుకోవాలని నిండు అసెంబ్లీలో ఏదైతే రేవంత రెడ్డి మాట ఇచ్చినాడో అదే మాట ప్రకారం వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసిన తర్వాతేనే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలా కాకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగలకు ప్రత్యక్ష పోరు తప్పదని హెచ్చరించారు. మాదిగలను వంచించి మోసపూరితంగా వ్యవహరిస్తున్న తీరు చూస్తే మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఉనికి చాటుకోవడానికి కూడా వీలు లేనంతగా మాదిగలు ఉద్యమాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ తీరును మార్చుకొని వర్గీకరణ అయ్యేవరకు ప్రభుత్వ నియాకాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారపాక లచ్చయ్య మాదిగ, ఎమ్మెస్పి మండల అధ్యక్షులు పులియాల రాజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు పంగ దేవేందర్ మాదిగ, నాయకులు పంగ తరుణ్ మాదిగ, తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## అనుమానితుల పట్ల ప్రత్యేక డేగ కన్ను

**నూతన వ్యక్తులు సంచరిస్తే**

**పోలీసులకు సమాచారం అందించాలి**

**మద్దిమడుగులో పోలీసుల ప్రత్యేక కార్డెన్ సర్చ్**

మహాముత్తారం, మార్చి 11, ప్రభాతవార్త



అనుమానితుల పట్ల ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని కాటారం సీఐ నాగార్జున రావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మహముత్తారం మండలంలోని మద్దిమడుగు గ్రామంలో స్థానిక ఎస్సై మహేందర్ మహేందర్ కుమార్ యాదవ్ తో కలిసి సిబ్బందితో కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామములో నూతన వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మద్దిమడుగు తోపాటు ఇతరత్రా గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలని, నేరాలకు పాల్పడిన, పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘాను పోలీసు యంత్రాంగం ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. మద్దిమడుగు గ్రామంలో వారికి అవసరాల రిత్యా ప్రభుత్వం అందిస్తున్న, అందించబోతున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రజలకు సూచించారు కార్యక్రమంలో మహముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇండ్లు దగ్ధం

**సంఘటన స్థలాన్ని పరిశీలించి,నిత్యాసర**

**సరుకులు..పంపిణీ చేసిన డిప్యూటీ తాసిల్దార్**

మల్హర్‌రావు ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఇందారపు రవి, ఇందారపు కుమార్ అనే ఇద్దరి ఇండ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయినాయి. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో అనుకోకుండా మంటలు వ్యాపించి ఇండ్లు కాలిపోవడం జరిగిందని ఈ ప్రమాదంలో ఇందారపు కుమార్ అనే వ్యక్తికి సుమారు 15 లక్షల మరియు ఇందారపు రవి అనే వ్యక్తికి సుమారు మూడు లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా బాధితులను నిర్ధారణకు వచ్చారు. విషయం తెలుసుకున్న మండల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. సర్వం కోల్పోయిన తమ్ముని ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత కుటుంబాలు వేడుకున్నారు.

## కేజీబీవీలో దుప్పట్లు పంపిణీ చేసిన ఎంఈవో

నెక్కొండ, మార్చి 11, ప్రభాతవార్త



కేజీబీవీ నెక్కొండ పాఠశాలలో మంగళవారం దుప్పట్లు మరియు శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి వి.రత్నమాల చేతుల మీదుగా విద్యార్థినీలకు అందించారు.ఈ కార్యక్రమంలో పదవతరగతి విద్యార్థినీలు కష్టపడి తాము ఎన్నుకున్న గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణంగా సెల్ఫ్ డిఫెన్స్ విన్యాసాలు అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్‌ఆఫీసర్ బి.రజిత, ఉపాధ్యాయినీలు విజయశ్రీ,లక్ష్మీ,అనిత, రజిత, భార్గవి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నల్లబెల్లి,మార్చి 11, ప్రభాతవార్త




మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా ఇంచార్జి మాడుగుల అజయ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఇదే గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ తుపాకుల ప్రసాద్‌రావు ఆత్మహత్య చేసుకోగా ఈ ఇరువురి కుటుంబాలను నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పరామర్శించడంతో పాటు మృతదేహాలపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అజయ్ కుటుంబానికి రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, పార్టీ మండల కార్యదర్శి జట్టి రామ్మూర్తి, స్థానిక నాయకులు సుమన్‌గౌడ్, అడుప రాజు, రాయసాహెబ్, రమేష్, మురహరి, లింగమూర్తి, యుగేందర్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి, మార్చి 11, ప్రభాతవార్త



మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు కన్నెబోయిన రవి గుండెపోటుతో మృతిచెందగా ఆ కుటుంబంతో పాటు మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన మాడుగుల అజయ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఇదే గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ తుపాకుల ప్రకాష్ ఆత్మహత్య చేసుకోగా ఆ కుటుంబాలను మాజీ జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. అనంతరం ఆ కుటుం బాలకు ప్రగాఢ సాను భూతిని తెలియజేసి శవ యాత్రలో పాల్గొన్నారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ రామా రావు, శ్రీనివాస్, శేఖర్, సారయ్య, అమరేందర్ పాల్గొన్నారు.


**పేరు మార్పు**

కొత్తగూడ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన సువర్ణపాక. పాపయ్య అను నేను గంగారం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నాను. నా యొక్క సర్ నేమ్ S అక్షరం కు బదులుగా CH అని తప్పుగా ఉన్నందున దీనిని సవరించుకోవడం జరుగుతుంది. ఇట్టి విషయమై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నయెడల, ఈ క్రింద తెలుపబడిన అడ్రస్ లేదా ఫోన్ నంబరు కు సంప్రదించగలరు.

ఇట్లు/-
సువర్ణపాక. పాపయ్య, తండ్రి అప్పయ్య
గోపాలపురం గ్రామం, కొత్తగూడ మండలం,
మహబూబాబాద్ జిల్లా. 506135, ఫోన్: 8179929951




# పల్లె సీమల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రూ 9.10 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ముచినిపర్తి లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన**

**48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**ఒకే రోజు మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**

*చిట్యాల, మార్చి 11 ప్రభాతవార్త :*

జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పల్లె సీమల ప్రగతే లక్ష ్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు మండలంలో మంగళవారం సుడిగాలి పర్యటన చేసి రూ 9.10 కోట్ల అభివృద్ధి నిధులతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేసి , మండలాన్ని అభివృద్ధి పథంలో నింపేందుకు శ్రీకారం చుట్టారు. తొలుత మండలంలోని గోపాలపురం గ్రామంలో సిసి రోడ్డు , సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోపాలపురం నుండి శ్యాంనగర్ వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. సంక్షేమ పథకాల అమలులో ఎంపికైన ముచ్చినిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.



ముచినిపర్తి నుండి కొత్తపేట వరకు బీటి రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపకన, చల్లగరి గా, జూకల్, తిరుమలాపురం, నవాబుపేట, చింతకుంట రామయ్యపల్లి, బావు సింగ్ పల్లి , గాంధీనగర్, నైన్ పాక, చైన్ పాక, గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన లు చేశారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో గ్రౌండ్ లెవెలింగ్ పనులకు శంకుస్థాపన, భావుసింగ్ పల్లి నుండి చెంచు కాలనీకి , వెంచరామి నుండి కురుమ పల్లి వరకు ఈ రోడ్డు మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందనీ చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు రూపొందించి అమలుపరుస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రధానంగా మహిళా సాధికారత కోసం ప్రత్యేక ఎజెండాతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను సవరి స్తూ, ప్రజా ప్రభుత్వం స్వచ్ఛమైన పాలనను అందిస్తుందని గుర్తు చేశారు. అధికారులు నాయకులు, సమన్వయంతో పనిచేసి, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరా రు. పనుల్లో నాణ్యత కొరవడితే పేక్షి ంచేది లేద నీ హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే వేసి పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం టేకుమట్ల, చిట్యాల మండలాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమాలలో



తహసిల్దార్ హేమ, ఎంపీడీవో, ఎంపీ ఓ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, యూత్ మండల్ అధ్యక్షుడు కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, నవాబుపేట మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, ఎంపిటీసీ సర్వ ఉమ పంచాయతీరాజ్ డి ఈ , ఏ ఈ లు నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు .

## ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలు

**మాదిగల పట్ల చూపుతున్న వివక్షను మార్చుకోవాలి**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

*మహాదేవపూర్, మార్చి 11, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల పట్ల చూపుతున్న వివక్షను మార్చుకోవాలని నిండు అసెంబ్లీలో ఏదైతే రేవంత రెడ్డి మాట ఇచ్చినాడో అదే మాట ప్రకారం వర్గీకరణ బిల్లును ఆమోదింప జేసి తర్వాతేనే నియామకాలు చేపట్టాలని అలా కాకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగలకు ప్రత్యక్ష పోరు తప్పదని హెచ్చరించారు ఈరోజు మాదిగలను వంచించి మోసపూరితంగా వ్యవహరిస్తున్న తీరు చూస్తే మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఉనికి చాటుకోవడానికి కూడా వీలు లేనంతగా మాదిగలు ఉద్యమాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ తీరును మార్చుకొని వర్గీకరణ అయ్యేవరకు ప్రభుత్వ నియాకాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొలుగూరి రాజయ్య, బెల్లంపల్లి మల్లేష్, చింతకుంట్ల సదానందం, లింగాల సుశాంత్, బెల్లంపల్లి జాషువా, లింగాల సాగర్ తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## 5వ రోజు ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు

*మహాదేవపూర్, మార్చి 11, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. గణితం, వృక్షశాస్త్రం పరీక్షకు జనరల్ విద్యార్థిని విద్యార్థులు 128మరియు ఒకేషనల్ 39 విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. కాగా 09 విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. కాగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెంట్ చంద్ర పలకల ప్రసాద్ డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజాబాబు తెలియజేశారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి బొల్లపల్లి శ్రీజ**

*మల్హర్ రావు, మార్చి 11, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో ప్రతి మంగళవారం 10:00 జరిగే రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతు లందరూ సద్వినియోగం చేస్కోవాలని మండల వ్యవసాయ అధికారిని బి శ్రీజ రైతులను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకి సంబంధించిన , అనేకమైన అంశాలను ఈ కార్యక్రమంలో తెలియపరచడం జరుగుతుంది. వివిధ అంశాల మీద , రీసెర్చ్ సైంటిస్టులు రైతులకి అవసరమయ్యే సమాచా రాన్ని అందిస్తారు. విత్తనాల నుండి పంట చేతికొచ్చే వరకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు మరియు కావాల్సి న మెలుకువలు తెలియ పరుస్తూ , రైతుల సందేహాలను కూడా తీరుస్తారని. ఇంతటి చక్కని అవకాశాన్ని రైతులందరూ కూడా ప్రతి మంగళవారం జరిగే "రైతు నేస్తం" కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## నెరవేరిన దశాబ్దాల కల

**తాడిచర్ల భూపాలపల్లి రహదారికి నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ**

*మల్హర్ రావు, మార్చి 11, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రజల చిరకాల కోరిక నేటికీ నెరవేరింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పేరు చెబితేనే ఉలిక్కిపడే తీవ్ర నక్స లు ప్రభావితం మండలంగా పేరు పొందిన తాడిచర్ల. చుట్టూ నాలుగు వైపుల నీటితో వర్షాకాలం వచ్చిందంటే జలదిబ్బంధంలో కొనసాగే తాడిచర్ల రోజులు గడిచే కొద్దీ బాహ్య ప్రపంచంతో సంబంధాలు మెరుగుపడుతూ ఇప్పుడిప్పుడే ప్రభుత్వ కార్యాలయాలు, సమాచార వ్యవస్థ మెరుగుపడి ముందుకు సాగుతున్న తరుణంలో జిల్లా కేంద్రమైన భూపాలపల్లి పట్టణానికి దూర భారాన్ని తగ్గిస్తూ కిషన్ రావు పల్లి మీదుగా అడవి ప్రాంతం గుండా డబల్ రోడ్డు నిర్మాణానికి 33.70 కోట్ల నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో ఎప్పుడెప్పుడా అని మండల ప్రజలు కలలు కంటున్న రోజు రానే వచ్చింది. జిల్లా కేంద్రమైన భూపాలపల్లికి కాటారం మీదుగా వెళ్లాలంటే 50 కిలోమీటర్ల దూరం ఉండగా సరియైన బస్సు సౌకర్యం లేక ప్రజలు నానా అవస్థ పడుతున్నారు. గడచిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపొందిన వెంటనే రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అట్టి హామీకి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక తీర్చారు. ఈ శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచాక పేల్చి ఘనంగా సంబరాలను నిర్వహించారు. అదేవిధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి వృద్దుల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు దండు రమేష్, తాడిచర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు, జిల్లా యువ నాయకులు మందల రాహుల్, పెద్ద తుండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, విష్ణువర్ధన్, ఆడవాల మహేష్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహదేవపూర్ లో గంజాయి పట్టివేత

**పట్టుకున్న గంజాయి బరువు సుమారు 625 గ్రాములు**

**నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు..**

**వివరాలు వెల్లడించిన ఎస్సై పవన్ కుమార్**

*మహాదేవపూర్, మార్చి 11, ప్రభాతవార్త*



మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి గ్రౌండ్ సమీపంలో నిషేదిత గంజాయిని సరఫరా చేస్తూ, తాగుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తన సిబ్బందితో యుక్తంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజి పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తుండగా సుమారు 11:30 గంటలకు అనుమానాస్పదంగా ఒక వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని బ్లాక్ కలర్ స్ప్లెండర్ ప్లస్ బైక్ మీద డిగ్రీ కాలేజి గ్రౌండ్ కి వస్తుండగా మహాదేవపూర్ ఎస్సై వెంటనే అట్టి వ్యక్తిని ఆపి,మోటార్ సైకిల్ ను తనిఖీ చేయగా అట్టి మోటార్ సైకిల్ ట్యాంక్ కవర్ యందు గల సంచిలో ఒక నలుపు రంగు కవర్ దొరికినట్లు పేర్కొన్నారు. దానిని పంచుల సమక్షములో తెరిచి చూడగా దానిలో ఎండిపోయిన గంజాయి దొరికినట్లు తెలిపారు. అట్టి వ్యక్తి పేరు షేక్ లుక్మన్ మహాదేవపూర్ అని అతనికి మహారాష్ట్ర కు చెందిన అహేరి తాలుక, ఆళ్లపల్లి గ్రామంలోని మామాజి అను వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, అతను కొంచెం తాగుతూ, మిగిలినది, తెలిసిన వాళ్ళకు అమ్మేవాడని తెలిసిందన్నారు. అట్టి గంజాయి యొక్క బరువు (625) గ్రాములుగా ఉందన్నారు. వెంటనే ఎస్ఐ అట్టి బైక్ ను మరియు గంజాయిను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్ళి, విచారణ అనంతరం అట్టి వ్యక్తిని కోర్టు ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. పై విషయాన్ని తెలుపుతూ ఎస్ఐ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలైన గంజాయికి అలవాటు పడి తాగవద్దని, ఒకవేళ తాగినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తప్పవని, యువత బాగా చదువుకొని, మంచి ఉద్యోగాలు సాధించాలని "డ్రగ్స్ నిర్మూలనా కార్యక్రమం"లో భాగంగా పేర్కొన్నారు. క్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త,**

మంగళవారం నాడు ప్రభుత్వం యొక్క సరెండర్‌కమ్‌రిహాబిలిటేషన్ పాలసీలో భాగంగా, ప్రభుత్వ నిషేధిత సి.పి.ఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన చర్ల శబరి ఎల్ ఓ ఎస్ పార్టీ సభ్యుడు కడితి.ఇడు!!మ దేవ(18), మిడియం దేవయ్య(40) గొత్తికోయ, వెంకటాపురం మండలం,చర్ల శబరి ఎల్‌ఓఎస్ పార్టీ సభ్యుడు !! సిఎన్ఎం సభ్యుడు సోడి జోగ !! పున్నం(22) అను ముగ్గురు సభ్యులు మావోయిస్ట్ పార్టీ సిద్ధాంతాలతో విసిగిపోయి ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ సమక్షంలో జన జీవన స్రవంతిలో కలిసి సాధారణ ప్రశాంతమైన జీవితం గడపడానికి లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు.ఇందులో సోడి జోగ !! పున్నం అనే వ్యక్తి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని పూజారి కాంకేర్ గ్రామానికి చెందినవాడు. విప్లవ భావజాలానికి ఆకర్షితుడై 2018 సంవత్సరంలో సోడి పొజ్జె !! చిలుక అధ్యక్షతన పార్టీలో చేరి పనిచేస్తూ .303 రైఫిల్ క్యారీ చేసేవాడు. అలా రెండు సంవత్సరాల వరకు మావోయిస్టు పార్టీలో పనిచేసి కుటుంబ సమస్యల కారణంగా పార్టీని వీడి ఇంటికి వచ్చినాడు. మరల 2021 సంవత్సరంలో మావోయిస్టు పార్టీకి చెందిన సిఎన్ఎం సభ్యుడిగా చేరి ప్రస్తుతం పార్టీలో కొనసాగుతున్నాడు. కడితి ఇడుమ !! దేవ అనే వ్యక్తి పూజారి కాంకేర్ గ్రామానికి చెందినవాడు.ఇతను తన చిన్నతనం నుండి ప్రభుత్వ నిషేధిత సి. పి.ఐ మావోయిస్టు పార్టీ వారి మీటింగులకు హాజరవుతూ వారి భావజాలానికి ఆకర్షితుడై పార్టీలో చేరగా 2023 సంవత్సరంలో పూజారి కాంకేర్ ఆర్పిసి సభ్యుడైన పద్దం జోగా ఇతడిని మణుగూరుపాల్వంచ ఎల్ ఓ ఎస్ కమాండర్. కుంజా వీరయ్య !! లచ్చన్నకు పరిచయం చేయించి అతని దళంలో చేర్పించగా, ఆ దళంలో పనిచేస్తూ ఇతను 303 రైఫిల్ క్యారీ చేసేవాడు.ఆ తర్వాత ఇతను చర్లశబరి ఎల్ ఓ ఎస్ కు బదిలీ అయి చర్లశబరి ఎల్ ఓ ఎస్ కమాండర్ సోడి పొజ్జె !! చిలుక క్రింద పని చేశాడు.ఆ క్రమంలోనే ఇతను ధర్మారం సి అర్ పి ఎఫ్ క్యాంప్ అటాక్ లో పాల్గొన్నాడు. అలా 14 నెలలపాటు మావోయిస్టు పార్టీలో పనిచేసి అడవిలో పోలీస్ క్యాంపులు పెద్ద మొత్తంలో ఏర్పాటు అవుతున్నందున మరియు జరుగుతున్న ఎన్కౌంటర్ల నేపథ్యంలో 2024 సంవత్సరం అక్టోబర్ నెలలో మావోయిస్టు పార్టీ నుండి తప్పించుకొని పారిపోయి వచ్చినాడు.మిడియం దేవయ్య అనే వ్యక్తి వెంకటాపురం మండలంలోని చెలిమెల గ్రామానికి చెందినవాడు. ఇతను 2018 సంవత్సరంలో ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ యొక్క వాజేడువెంకటాపురం ఏరియా కమిటీ సెక్రటరీ అయిన ముచ్చకి ఉంగాల్ !! సుధాకర్ అధ్యక్షతన తడపాల ఆర్పిసి సభ్యుడిగా చేరి, 2019 సంవత్సరంలో పూజారి కాంకేర్ ఆర్పిసి కమాండర్ గా పదోన్నతి పొంది వాజేడు వెంకటాపురం ఏరియా కమిటీతో పాటు తిరిగేవాడు. ఆ క్రమంలోనే ఇతను కర్రెగుట్టల ఏరియాలో చాలాచోట్ల ల్యాండ్ మైండ్లు అమర్చిన సంఘటనలలో పాల్గొన్నాడు. ఇతడి పై వెంకటాపురం పోలీస్ స్టేషన్ నందు దాదాపు 30 కేసులు ఉన్నవని పోలీసులు తెలిపారు.నక్సల్స్ తమ సమస్యలను పరిష్కరించే సాకుతో అమాయక ప్రజలను ప్రభావితం చేసివారిని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని సిపిఐ (మావోయిస్ట్) పార్టీ యొక్క హానికరమైన భావజాలానికి అమాయక ప్రజలు బలి కాకూడదని ములుగు జిల్లా పోలీసు వారు విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా మీడియాకి తెలియజేసారు.సమాజంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి జన జీవన స్రవంతిలో చేరాలని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటాపురం , సిఆర్పిఫ్ ఇ/39 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ప్రశాంత్,ఎస్ఐ వెంకటాపురం, ములుగు సిబ్బంది పాల్గొన్నారు .

# మాదిగలకు 11శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ



**పరకాల మార్చి ll (ప్రభాత వార్త )** ఎస్సీ వర్గీకరణ లో మాదిగలకు అన్యాయం చేశారని జనాభా ప్రతిపాదికన మాదిగలకు 11 శాతం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి రెండవ రోజుకు చేరింది. నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రారంభించి శంకర్ మాట్లాడుతూ...వర్గీకరణ ద్వారా మాదిగలకు రావాల్సిన వాటా కంటే 2 శాతం తక్కువ రిజర్వేషన్లు వచ్చాయన్నారు. 15 లక్షల జనాభా ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని, 32 లక్షల మంది ఉన్న మాదిగలకు ఏ ప్రాతిపదికన తీసుకున్నా 11 శాతం రావాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్దుబాటు చేసుకోవాలనడం సరికాదని, నిర్ణయాన్ని పున్ణపరిశీలించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. గత మూడు దశాబ్దాలుగా మాదిగలు విద్య, ఉద్యోగ, రాజకీయంగా తీవ్రంగా నష్టపోయామని ఆరోపించారు. ఆధిపత్య పోరులో మాలలు ముందుకు పోయారని, తమకు ఇచ్చే రిజర్వేషన్లు రెండు శాతం తగ్గించడం అన్యాయమని అన్నారు. అత్యధిక జనాభా కలిగిన మాదిగలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రివర్గంలో చోటు లేదని తెలిపారు . మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డాక్టర్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో లోపాలను సవరించి ఎస్సీ వర్గీకరణ పూర్తి చేయాలన్నారు.ఈదీక్ష శిబిరంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్, మండల కార్యదర్శి పెండలసురేష్, మండల నాయకులు పసుల మధుకర్, బొచ్చు శరత్ బాబు, చిలువేరు రమేష్, బట్టు సదయ్య, కొమురయ్య,రాజు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వారసుడు చిట్యాల రామచంద్రు మృతి సమాజానికి తీరనిలోటు

*రాయపర్తి ప్రభావం వార్త మార్చి 11*



చాకలి ఐలమ్మ వారసుడు, వారి మనవడు చిట్యాల రామచంద్రు మృతి చెందడం సమాజానికి తీరని లోటని పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరియు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు.పాలకుర్తి మండల మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రయ్య గారు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మరియు నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించారు. వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించారని వారు తెలిపారు. చిట్యాల రామచంద్రయ్య గారి సేవలు, సమాజానికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు..ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు కూడా కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

# తప్పిన పెను ప్రమాదం

### నిద్రమత్తులో డివైడర్ ను ఢీకొని కారును ఢీ కొట్టిన కంటైనర్

### డ్రైవర్ క్షతగాత్రులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించిన పోలీసులు

*ప్రభాతవార్త సుబేదారి:*



హనుమకొండ జిల్లా సుబేదారి జంక్షన్ వద్ద మంగళవారం రోజు ఉదయం తెల్లవారుజామున గ్రానైట్ రాళ్ళతో వెళుతున్న కంటైనర్ డివైడర్ ను ఢీకొని కారు నుండి కొట్టడం వల్ల కారు ముందు భాగము పూర్తిగా ధ్వంసమై కారులో ప్రయాణిస్తున్న వారికి గాయాలు కావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కంటైనర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు ఈ సమయంలో సంఘటన స్థలంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు విచారణ వ్యక్తం చేశారు ఈ ప్రమాద స్థలాన్ని చూస్తే భయానకమైన పరిస్థితులు ఉన్నాయన్నారు

## ములుగు వార్త

# మొక్కజొన్న విత్తనాల శాంపిల్స్ సేకరణ

### జన్యు నిర్ధారణ పరీక్షలకు పంపిన వ్యవసాయ శాఖ అధికారులు.



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాతవార్త,** గడచిన కొద్ది రోజులుగా వాజేడు వెంకటాపురం మండలాలలో రైతులను నట్టేట ముంచిన బాండ్ మొక్కజొన్నను బిటీ మొక్కజొన్నే అని జరుగుతున్న విస్తృత ప్రచారానికి వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు స్పందించారు. బీటీ మొక్కజొన్నగా ప్రచారం జరుగుతున్న మొక్కజొన్న శాంపిల్స్ సేకరించి జన్యు నిర్ధారణ పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపమని ఆదేశాలు జారీ చేశారని వ్యవసాయ శాఖ అధికారులు పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు. వాజేడు, వెంకటాపురం,కన్నాయిగూడెం మండలాలలో సంబంధిత కంపెనీల మొక్కజొన్న కంకులు, విత్తనాలు సేకరించి బీటీ నిర్ధారణ పరీక్ష కోసం హైదరాబాద్ ల్యాబ్ పంపించారని తెలిపారు. జన్యు నిర్ధారణ పరీక్ష జరిగి తుది నివేదిక వచ్చిన తర్వాత, వచ్చిన నివేదిక ఆధారంగా విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. బీటీ మొక్కజొన్న విత్తనాలుగా ప్రచారం జరుగుతున్న మొక్కజొన్న వ్యవసాయ క్షేత్రాలలో శాంపిల్స్ సేకరించి కార్య క్రమంలో కథనపు వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, వెంకటా పురం మండల వ్యవసాయ అధికారి నవీన్, కన్నాయిగూడెం వాజేడు మండలాల వ్యవసాయ అధికారి మహేష్, ఏఈఓ లు శ్యామ్, జాఫర్, హరీష్, కళ్యాణి,మొక్కజొన్న విత్తనాల పంపిణీ చేసిన కంపెనీల టీపీఎంలు, మొక్కజొన్న సాగు చేసి నష్టపోయిన రైతులు పాల్గొన్నట్టుగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రెస్ నోట్ విడుదల చేశారు.

# పూడికతీత మట్టి తరలింపు వేగంగా జరగాలి..

### కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద



**ప్రభాతవార్త సుబేదారి:** భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియ వేగవంతంగా జరగాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు లో పూడికతీత పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నుండి పూడికతీత మట్టి తరలింపు రూట్ మ్యాప్, వాహనాల రాకపోకలకు సంబంధించి వేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులు, మట్టి తరలించేందుకు ఇచ్చే వాహనాల కూపన్లను పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఎంత తరలించారనే వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులో నుండి కట్టవరకు చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపును అధికారులు వేగవంతం చేయాలన్నారు. పూడికతీత మట్టి ని బుధవారం నుండి ప్రారంభించాలన్నారు. పూడికతీత మట్టి పనులు జరుగుతున్న ప్రాంతంలో విద్యుత్తులైట్లను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూడికతీత మట్టి పనులు సజావుగా సాగేటట్టు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సాగునీటిపారుదల శాఖ ఈఈ శంకర్, డీఈ హర్షవర్ధన్ , కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పల్లె రహదారుల అభివృద్ధికి మంత్రి సీతక్క శంకుస్థాపన

**ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే మంత్రిగా నా లక్ష్యం**
**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.**
**స్వయం ఉపాధి వైపు మహిళకు అడుగులు వేయాలని అండగా**
**కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మంత్రి హామీ**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో దెబ్బతిన్న గ్రామీణ బిటి రహదారులు, సీసీ రోడ్లు బీటీ రహదారుల, మరమ్మతులకు మంగళవారం మండలంలోని పలు రోడ్లకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ, పసర 163 జాతీయ రహదారి నుండి కోటగడ్డ గ్రామానికి, బీటీ రోడ్డు, కోటగడ్డ గ్రామంలో సిసి రోడ్లు, పసర నాగారం గ్రామపంచాయతీ పరిధిలో ముయ్యా లమ్మ గుడి రహదారితో, రహదారులకు, కోటి రూపాయలు మంజూరు అయ్యాయని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని, ఇప్పటికే ములుగు జిల్లాకు 500 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఇప్పటికే ములుగు జిల్లాలో మెడికల్ కాలేజ్, గిరిజన యూనివర్సిటీకి భూమిని కేటాయించడం, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, మల్లంపల్లి మండలం ఏర్పాటు, ములుగు జిల్లా కేంద్రంలో మోడ్రన్ బస్టాండ్, ఏటూరునాగారంలో బస్ డిపో మంజూరు చేశాం అని, మహిళలకు ఇప్పటికే పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలతో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. మహిళా గ్రూపులకు కూడా స్వయం ఉపాధియే లక్ష్యంగా, ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, పంచాయితీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, డిఈ ధర్మేంద్ర, జిల్లా కార్మికశాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మాజీ సర్పంచ్ పాయం నారాయణ, గొంది కిరణ్, గొంది గోపి, ముద్దబోయిన రమ, రోజా, ముయ్యాలమ్మ ఆలయ కమిటీ, కోటగడ్డ మాజీ ఉపసర్పంచ్ ఏనుగు శేఖర్ రెడ్డి, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.



# ఈ రోడ్డు వెడల్పుకు మోక్షం లేదా,,?

**ఇబ్బందులు పడుతున్న వాహదారులు,**
**అడ్డు పడుతున్న అటవీశాఖ అధికారులు,**
**కాటాపురం తాడ్వాయి రోడ్డు అవస్తులు ఎప్పుడు తీరునో**



**తాడ్వాయి ప్రభాతవార్త (11మార్చి)**ఈరోడ్డు వెడల్పుకు మోక్షం లేదా? అనిప్రయణికలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా కాటాపురం నుంచి తాడ్వాయికి రోడ్డివెడల్పు పనులు నిలచిపోయి వాహనాలకు ఇబ్బందులు ఏర్పుడు తున్నాయంటున్నారు. రోడ్డువెడల్పు లేకపోవడంతో వాహనాలు ఎదురెదుగా వస్తె డికొనడమె అవుతుందని అంటున్నారు. ప్రయణికులకు సౌకర్యంగా ఉండెందుకు మేడారం మహజాతరను దృష్టిలో పెట్టుకుని గడచిన అయిదేండ్ల కిందట నిదులను మంజూరిచేశారు. అటవీశాఖ అధికారులు పనులు చేయవద్దని హూఖూం జారిచేశారు ఇమ్మడిగూడెం నుంచి తాడ్వాయి వరకు గలచెట్లు పోతాయని జిల్లా అధికారి కుంటిసాకులు చెప్పి అడ్డుపడ్డారు. ఇప్పటికి పనులు నిలిచిపోయాయి. నష్టపరిహారం ఇస్తెనె చేయనిస్తామని తెలపడంతో కాంట్రాక్టర్ పనులను వదిలివెల్లిపోయారు. ఇప్పటికి రోడు పనులకు మోక్షం లేకుండా పోయిందన్నారు. ములుగుజిల్లాకు చెందిన రైతులు, వ్యాపారులు, మహిళలు, ఉద్యోగస్తులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన వాళ్లు భద్రాద్రికొత్తగూడెం లోని బందువుల ఇండ్లకు,వెల్లుతుంటారు. ఆజిల్లాలోని పినపాక, గుండాల, బయ్యారం, మనుగూరు, పాల్వంచ, దామెరతోగు మండలాల నుంచి వరంగల్ మార్కేటుకు ప్రతీరోజు వాహనాలలో రాత్రింబవళ్ల పోతున్నారు ప్రతీరోజు వాహనాలు పవడంతో ప్రదానరహదారి రద్దీగా మారింది. గంటకు వందలాది వాహనాలు వెల్లడంతో రోడ్డంతా రద్దీగా ఉంటుంది. రోడ్డు ఇరుకుగా ఉండటంతో యాక్సీడెంటులు అవుతున్నాయని ప్రయణికులు ఆరోపిస్తున్నారు.

# జీనోమ్ ప్రాజెక్ట్ తో వ్యాధుల గుట్టు రట్టు"

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 11 ప్రభాతవార్త :*

"జీనోమ్ ప్రాజెక్ట్ తో వ్యాధుల గుట్టు రట్టు" కేయూ వీసీ ప్రో. ప్రతాప్ రెడ్డి 2010లో ప్రారంభమైన జీనోమ్ ప్రాజెక్ట్ మానవుని వ్యాధులకు కారణమైన జన్యువులను గుర్తించి వాటి మూలాల ద్వారా వ్యాధుల గుట్టును రట్టు చేయవచ్చుని కేయూ ఉపకులపతి ప్రో. ప్రతాపరెడ్డి అన్నారు. జన్యుశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఇమ్యూనాలజీ, బయోటెక్నాలజీ అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సెమినార్ లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ సదస్సుకు భారతదేశం నుండి పరిశోధకులు, అకాడమిషియన్‌లు పాల్గొని జంతు శాస్త్రాల పరిశోధన పురోగమనంపై చర్చించడాన్ని కొనియాడారు. ఇటువంటి సదస్సులో జంతు బయోటెక్నాలజీ, సెల్ టిష్యూ కల్చర్, సెల్‌మాలిక్యూలర్ బయాలజీ, ఇమ్యూనాలజీ, జంతు శరీరశాస్త్రం జీవరసాయనం, పర్యావరణ జీవశాస్త్రం, పునరుత్పత్తి బయోటెక్నాలజీ, అభివృద్ధి జీవశాస్త్రం, పర్యావరణ, టాక్సికాలజీ వంటి అంశాలలో చర్చలు జరగడం, అదనంగా, కృత్రిమ పెంపకం మత్స్య పరిశ్రమ, ఆహారం, పోషణ వంటి అనుబంధ రంగాలలో అనుసంధానాన్ని మరియు జన్యు ఇంజినీరింగ్, బయోఇన్ఫర్మేటిక్స్, జెనోమిక్స్, ప్రోటియోమిక్స్, మెటబొలోమిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించడాన్ని నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. జాతీయ సదస్సులో బయో ఫార్మా డైరెక్టర్ ప్రో.గీతా శర్మ ఖ్‌డ్రగ్ డిస్కవరీ ఖ్‌పై కీలకోపన్యాసం చేసారు. ప్రో. గీతా శర్మ మాట్లాడుతూ ఒక మాలిక్యూల్ ఒక డ్రగ్ గా మార్కెట్ లోనికి రావడానికి తక్కువలో తక్కువగా 10 సంవత్సరాలు పడుతుందని అంతేకాకుండా 10 బిలియన్ డాలర్ల వరకు ఖర్చు అవుతుందని కానీ బాయో ఇన్ఫర్మాటిక్స్ అభివృద్ధి చెందినందున ఖర్చు, సమయం రెండూ కలిసి రావడం పరిశోధన రంగంలో జరిగిన పురోగతి అని అన్నారు. జాతీయ సదస్సు నిర్వాహకులు ప్రో. వెంకయ్య మాట్లాడుతూ, ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో 100కి పైగా రీసెర్చి స్కాలర్స్, వివిధ వర్సిటీలకి చెందిన ప్రొఫెసర్లు తమ పరిశోధనా పత్రాలను సమర్పిస్తున్నారని, ఈ సదస్సులో మాట్లాడడానికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అనిమల్ బయోటెక్నాలజీ నుండి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, జే.ఎన్.టీ.యూ.ఎచ్ నుండి ప్రొఫెసర్లు, సైంటిస్టులు వస్తున్నారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షులుగా జన్యుశాస్త్రం విభాగ అధిపతి ప్రో.శమిత, విశిష్ట అతిథిలుగా సైన్స్ డీన్ ప్రో. హన్మంతు, చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్ ప్రో.ఈసం నారాయణ, ప్రో. ఇస్తారిలు పాల్గొన్నారు. సదస్సుకు వచ్చిన అతిథులు జాతీయ సెమినార్ కు వచ్చిన పరిశోధనా పత్రాల సావనీర్ పుస్తకాన్ని వేదిక మీద ఆవిష్కరించారు.



# ఏటూర్‌నాగారం వార్త

## మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానం జన విజ్ఞాన వేదిక..

*ఏటూరునాగారం రూరల్‌మార్చి 11, ప్రభాతవార్త :*



జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లాఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ మంగళవారం జెడ్పి హెచ్‌ఎస్ ఏటూరునాగారం పాఠశాలలో "ప్రపంచ మహిళా దినోత్సవం"ను పురస్కరించుకొని, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను, మధ్యాహ్న భోజన కార్మికులను, అంగన్వాడీ టీచర్స్, ఐకెపి, విఓ, స్వయం సహాయక గ్రూపు సభ్యులను ఘనంగా శాలువ మరియు మెమోంటో తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెకుముకి జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు, సభ్యులు కోడి వెంకట్, సమతా విభాగం కన్వీనర్ యమున, కో కన్వీనర్ వై అనిత తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ఉద్యోగాలు సాధించిన చిమ్ముల రాజశేఖర్‌రెడ్డి

*బచ్చన్నపేట, మార్చి 11 ప్రభాతవార్త :*



గ్రూప్-2లో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించిన రాజశేఖర్‌రెడ్డిపట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనడానికి బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన చిమ్ముల రాజశేఖర్ రెడ్డి నిర్దేశంగా నిలిచాడు. ఏకంగా గ్రూప్-2లో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిన యువకుడు చిమ్ముల రాజశేఖర్ రెడ్డి. బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన చిమ్ముల మల్లారెడ్డి-అరుణ దంపతుల కుమారుడైన రాజశేఖర్ రెడ్డి 2014 ఎపిపిఎస్సీ పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ సోమవారం వచ్చిన గ్రూప్ -1లో 467మార్కులు సాధించగా, అలాగే గ్రూప్-2లో 424 మార్కులతో స్టేట్ లోనే 8వ ర్యాంక్ సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007లో పది పూర్తి చేసి 2009లోఎపిఆర్జేసి నిమ్మకురులో ఇంటర్ పూర్తి చేయగా, బిటెక్ ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా 2013పూర్తి చేశారు. మొదటగా 2014ఎపిపిఎస్సీ పంచాయతీ కార్యదర్శిగా ప్రభుత్వ ఉద్యోగం సాధించగా, ఉన్నత ఉద్యోగం ఎంటిపిసి ఆర్ఆర్‌బి లో స్టేషన్ మాస్టర్ ఉద్యోగం వచ్చింది, అలాగే2024లో గ్రూప్4లో 279ర్యాంక్ సాధించి ఉద్యోగం వచ్చిన కూడా ఉన్నతంగా రాణించాలనే ఉద్దేశంతో గ్రూప్-1కు ప్రిపేర్ అయ్యి పరీక్ష రాయగా సోమవారం వచ్చిన గ్రూప్-1లో 467మార్కులు సాదించడంతోపాటు, అలాగే గ్రూప్- 2లో 424 మార్కులతో స్టేట్ లోనే 8వ ర్యాంక్ సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈసందర్భంగా చిమ్ముల రాజశేఖర్‌రెడ్డిని గ్రామస్థులు, పలువురు నాయకులు అభినందించారు.

## సబ్ ఇన్స్పెక్టర్ మాధవ్ గౌడ్ కు పలువురి అభినందన



**హసన్ పర్తి, మార్చి 11,ప్రభాతవార్త.** ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధి కేయు పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బొంగు మాధవ్ గౌడ్ 505 మార్కులు సాధించారు గత కొంతకాలంగా ఎస్సైగా విధులు నిర్వహిస్తూనే పట్టుదలతో గ్రూపు వన్ పరీక్షలకు సన్నద్ధమై అత్యధిక మార్కులు సాధించడం పట్ల మాధవ్ గౌడ్ ను ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ ఎస్సైలు శ్రీకాంత్ రవీందర్ తో పాటు పోలీసు సిబ్బంది తదితరులు అభినందించారు




# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- సీఎం పర్యటనను విజయవంతం చేయాలి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



సీఎం పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనపూర్ పర్యటన నేపథ్యంలో తగిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్రనాయక్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్డీఓ, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీవరకు సంబంధిత పనులన్నింటినీ వేగవంతం చేసి పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఎక్కడా కూడా రూట్‌ల వారీగా, పార్కింగ్, రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. అలాగే సభాస్థలి వద్ద మహిళా పోలీస్ సిబ్బందిని ఎక్కువ మొత్తంలో నియమించాలన్నారు. పార్కింగ్ వద్ద, సభా స్థలికి కొంచెందూరంలో తాగునీటి వసతి, తాత్కాలిక మూత్రశాలలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని సూచించారు. శంకుస్థాపనలు చేసే చోట షామియానా, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అదే విధంగా రూట్ మ్యాప్స్ ఆధారంగా సూచిక బోర్డులను నిర్వహించాలని తెలిపారు. ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఈ సీఎం సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఆయా పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రణాళికాబద్ధంగా పూర్తి ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ వెంకన్న, ఘనపూర్ (స్టేషన్) మునిసిపల్ కమిషనర్ రవీందర్, ఏసీపీ భీం శర్మ, పీడీ డిఆర్డిఓ వసంత, డిఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డిపిఓ స్వరూప, హౌసింగ్ పీడీ మాతృ నాయక్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎగ్జామ్ మెటీరియల్స్ పంపిణీ

*జనగామ టౌన్, మార్చి11 ప్రభాతవార్త :*



ఈనెల 21వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కాబోతున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మెటీరియల్స్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలల్లో పరీక్షలకు సంబంధించిన పరీక్షప్యాడ్, జామెంట్రీ బాక్స్, స్కెల్, పెన్సిల్, రెండు పెన్నులు, చెప్మార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు, హెచ్‌డబ్ల్యూఓ హరిచంద్, పాఠశాల ఉపాధ్యాయులు పి.రతన్ సింగ్, రాజయ్య, తదితరులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధను కనబరుస్తుందని, వారు పదవ తరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలని, తల్లి దండ్రులకు, పాఠశాల కు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, పరమేశ్వర్, వీరన్న, శత్రు, స్వరూప, ఉపేందర్, సారయ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ లో రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్ / బచ్చన్నపేట, మార్చి11 ప్రభాతవార్త :*



జిల్లాలోని జనగామ మున్సిపల్ కార్యాలయంలో, బచ్చన్న పేట మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం పోచన్నపేట గ్రామ పంచా యతీ కార్యాలయంలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్‌ల క్రమబద్ధీకరణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్‌ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుముతో పాటు ప్రోరాటా బహిరంగ స్థలం ఛార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. అలాగే బచ్చన్నపేట మండలంలోని ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన ఓ దరఖాస్తుదారుడి ప్లాట్ ను సందర్శించి, పరిశీలించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, ఇతర సంబంధిత అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

*నర్మెట, మార్చి11 ప్రభాతవార్త :*



పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని వైద్యాధికారులు డాక్టర్ ఉదయ్‌కిరణ్ అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఆర్‌బిఎస్‌కే లో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి లోపలి భాగం మూడు రకాలుగా విభజింపబడి ఉంటుందని చిన్న పిల్లల్లో ముఖ్యంగా మయోపియా దూరం చూపు లోపంతో బ్లాక్ బోర్డ్ పై అక్షరాలు కనబడవని తెలిపారు. క్రమం తప్పకుండా ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. విటమిన్ ఏ ఉండే ఆహార పదార్థాలు దుంపలు క్యారెట్ ఆకుకూరలు చేపలు గుడ్లు, సీతాఫలం అధికంగా తీసుకోవాలని వారు సూచించారు. వైద్యాధికారులు డాక్టర్ ప్రసన్న కృష్ణ ఆర్బిఎస్కె వైద్యాధికారి చేతన్ పాల్గొన్నారు.

## పంటలకు నీళ్లు ఇవ్వలేని అసమర్థ పాల

*బచ్చన్నపేట, మార్చి11 ప్రభాతవార్త :*



పంటలకు నీళ్లు ఇవ్వలేని అసమర్థ పాలన బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు రమేష్ అన్నారు. మంగళవారం మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల దూరదృష్టి లేని కారణంగా ఈరోజు పంటలకు నీళ్లు ఇవ్వలేని అసమర్థ పాలన అందిస్తున్నారన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్టు చరిత్రలో లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతులను ఏడిపించే పరిస్థితి తీసుకువచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎండిన పంటలను గుర్తించి యుద్ధ ఎకరాకు 50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున రైతాంగంతో కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, మహిపాల్, నవీన్, కూరెళ్ళ వెంకట్‌రెడ్డి, పెండెం నాగేష్, దొంతుల చంద్రమౌళి, గణేష్, రాంబాబు, శ్రీనివాస్, నరేష్ కేశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం

**-ఎంఈవో రఘునందన్ రెడ్డి**

*రఘునాథపల్లి, మార్చి11 ప్రభాతవార్త :*



ప్రభుత్వ వ్యవస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని రఘునాథపల్లి మండల విద్యాశాఖ అధికారి రఘునందన్‌రెడ్డి అన్నారు. మండలంలోని జాఫర్ గూడెం ప్రాథమిక పాఠశాలలో అనురాధ ఉపాధ్యాయురాలు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు శాగ కైలాసం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగి తన పదవి విరమణ చేసేంతవరకు తన సర్వీసును వివిధ పాఠశాలల్లో తప్పకుండా నిర్వర్తించాల్సి ఉంటుంది. ఉపాధ్యాయురాలు అనురాధ కూడా మన జాఫర్ గూడెం పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా పనిచేసి ఇటీవలే గీసుకొండ మండలానికి బదిలీ అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఖిలాషాపూర్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ భారత్, రవీందర్ జాఫర్ గూడెం పాఠశాల ఉపాధ్యాయులు సునీల, శివకుమార్, సిఆర్పి శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్ అరెస్ట్

*నర్మెట, మార్చి11 ప్రభాతవార్త :*

నర్మెట మండలం హన్మంతాపురం –బొమ్మకూర్ క్రాస్‌రోడ్డువద్ద 19కిలోల ఎండుగంజాయితో స్మగ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఇచ్చిన సమాచార మేరకు సీఐ అబ్బయ్య, ఎస్ఐ నగేష్ తమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా బొమ్మకూర్ క్రాస్‌రోడ్డు వద్ద బ్యాగ్‌తో ఉన్న అనుమానిత వ్యక్తిని తనిఖీ చేయగా రూ.10లక్షల విలువచేసే 19కిలోల ఎండుగంజాయి పట్టుబడినట్లు తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రం కొడెర్మా జిల్లా జుంరి తేలాయి యాకు చెందిన ఎండి.మోక్తారన వర్శి ఒరిస్సా రాష్ట్రంలో కొనుగోలు చేసిన గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తు గంజాయి స్మగ్లింగ్ నిర్వహిస్తున్నాడని, ఈ క్రమంలో రైలులో పోలీసులు తారస పడడంతో జనగామ స్టేషన్‌లో దిగి ఆటోలో హన్మంతాపురం చేరుకున్నాడు. తిరిగి జనగామ ద్వారా హైదరాబాద్‌కు వెళ్లే ప్రయత్నంలో ఉన్న అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఒరిస్సాలోని బల్లిగూడాకుచెందిన హేమంత్ నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు తెలుపగా కేసునమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ అసైన్డ్ భూముల రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అరికట్టండి

నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త

ప్రభుత్వ అసైన్డ్ భూములలో భూ దందాలకు పాల్పడుతూ నిబంధనలను అతిక్రమిస్తూ శాంతిభద్రత సమస్య సృష్టిస్తున్న వ్యక్తుల పైన చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలో అత్యంత విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూములను భూ కబ్జాదారుల నుండి కాపాడాలని పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలని కోరుతూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించే ఆర్డీవో ఉమాదేవికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ జనాభపరంగా పెరిగి మున్సిపాలిటీగా అవతరించిందని కానీ



పేదలకు నివసించడానికి నిలువ నీడ లేక వేలాది కుటుంబాలు కిరాయి చెల్లిస్తూ జీవిస్తున్నారని మరోవైపు పేదలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములు రోజురోజుకీ అన్యాక్రాంతం అవుతున్నాయని అధికారాన్ని అండగా చేసుకొని చట్టాలను నిబంధనలను అతిక్రమించి ఏం చేసినా చెల్లుతుందిలే అన్నట్లుగా వ్యవహరిస్తూ ఎలాంటి హక్కుల లేకపోయినా ప్రభుత్వ అసైన్డ్ భూములలో హద్దు రాళ్లు పాతుతూ మధ్యతరగతి ప్రజలను మభ్యపెడుతూ అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్నారని ఈ క్రమంలో భూకబ్జాదారులు భూమి తమదంటే తమదంటూ గొడవలు పడుతూ లేనిపోని శాంతిభద్రతల సమస్యలను సృష్టిస్తున్నారని దీంతో చుట్టపక్కలా ప్రజానీకం భయందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ మాషూక్ స్థానిక నాయకులు గజవెల్లి జగపతి, నకినబోయిన మహేష్, అశోక్, మాలమ్మ, జమున, కృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరిన యువకులు

నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త



నర్సంపేట రూరల్ మండలం గుంటూరుపల్లె గ్రామ పంచాయతీ భీమ్లా నాయక్ తండకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పార్టీలకు చెందిన యువ నాయకులు లావుడ్య శివ, లావుడ్య శంకర్, గుగులోతు సుమన్, బానోతు ప్రీతం, బానోతు దేవేందర్, మాలోత్ రాజు, బానోతు సురేష్, గుగులోతు దేవేందర్ మరియు తదితరులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపిలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పాలా చూసుకుంటానని మరియు రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి మెజారిటీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, యువ మోర్చా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, బట్టు మధన్, పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో రోజురోజుకు పెరిగిపోతున్నా అధికార పార్టీ నాయకుల అరాచకాలు

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గంలో గత 15 నెలలుగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు కబ్జాలు దాడుల పైన అధికారులు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు మరింతగా పెరిగిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు అండగా స్థానిక సీఐ నిలవడంతో అదే పనిగా నాయకులు రెచ్చిపోతున్నారన్నారు. నర్సంపేటలో పోలీసుల తీరుపైన గతంలో సిపికి లేఖలు రాసిన మీడియా సమావేశాలు పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి మార్పు లేదని, ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్థలాల పైన కన్నేసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. పోలీసులు రెవిన్యూ మరియు మున్సిపాలిటీ యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు పూర్తిగా అనుకూలంగా వ్యవహరించడంతో పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతునాయన్నారు. 10 సంవత్సరాలుగా అభివృద్ధి, సంక్షేమం, శాంతికి నిలయంగా ఉన్న నర్సంపేట నేడు ఆశాంతి అల్లర్లు అరాచకం వైపు నడవడం దురదృష్టకరం. మీడియా ప్రతిపక్షాలు నర్సంపేటలో జరుగుతున్న పరిణామాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్న పరిష్కరించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న పరిణామాల పైన నమోదవుతున్నా కేసుల పైన నూతనంగా వచ్చిన సిపి, డీసీపీ మరియు కలెక్టర్ ప్రత్యేక్షంగా సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు.

## క్రిమి సంహారక మందు తాగి మాజీ సొసైటి చైర్మన్ ఆత్మహత్య

నల్లబెల్లి, మార్చి 11, ప్రభాతవార్త



అనారోగ్యం కారణంగా మాజీ సొసైటి చైర్మన్ క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం నారక్కపేట గ్రామానికి చెందిన మాజీ సొసైటి చైర్మన్ తుపాకుల ప్రసాద్‌రావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవల అనారోగ్య సమస్యలు తీవ్రతరం కావడంతో మనస్థాపానికి గురై సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చికిత్స నిమిత్తం 108 ద్వారా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. పలువురు నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సంఘటనతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

## బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

నల్లబెల్లి, మార్చి 11, ప్రభాతవార్త



ప్రభుత్వ గిరిజన పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ రాత్రివేళ పడుకొని ఉదయం విగత జీవిగా మృతిచెందిన బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్థానిక పోస్టు ఆఫీస్ ద్వారా మంగళవారం లేక పంపారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోట మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న లాలిత్య అనే బాలిక ఆదివారం రాత్రి భోజనం చేసిన అనంతరం నిద్రిస్తున్న సమయంలో ఆకస్మికంగా మృతిచెందడం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి వెంటనే విచారణ జరిపించి బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. బాలికల కుటుంబానికి 50లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఉచితంగా డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. జరిగిన సంఘటనపై సిట్టింగ్ జడ్జిచేత న్యాయ విచారణ జరిపించడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కలెక్టర్లు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వ వసతి గృహాల్లో నిద్ర చేసే కార్యక్రమాన్ని నిర్వహించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తరుచు ఆరోగ్య శిబిరాలను సైతం ప్రభుత్వ వసతి గృహాల్లో ఏర్పాటు చేసి బాలికల ఆరోగ్యాన్ని కాపాడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన కోరారు. దీని కోసం స్థానిక సబ్ పోస్టు ఆఫీస్ ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

# దోమల వ్యాప్తిని నివారించాలి

**-అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య**

ఖానాపురం, మార్చి 11, ప్రభాతవార్త

సరైన పారిశుద్ధ్య చర్యల ద్వారా దోమల వ్యాప్తిని నివారించడంతో మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యాతో పాటు పలు సీజనల్ వ్యాదుల ఉధృతిని తగ్గించవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్(మలేరియా) నాగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఖానాపురం సబ్‌సెంటర్ పరిధిలోని పెద్దమ్మగడ్డతండాలో మలేరియా పాజిటివ్ వచ్చినందున మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి మలేరియా కిట్ల ద్వారా రక్త పరీక్షలు నిర్వహించి జ్వరం ఉన్నవారికి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, ఫైలేరియా, మొదలగు వ్యాదులు వ్యాప్తి చెందుతాయని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా వ్యాది ఎనాఫిలస్



ఆడ, దోమల ద్వారా మానవ శరీరంలోకి ప్లాస్మోడియం వలస జీవులు ప్రవేశించడం ద్వారా వ్యాప్తి చెందే వ్యాది అని జ్వరం చలి, వణుకుతో తీవ్రమైన జ్వరం, తలనొప్పి రోజు విడిచి రోజు జ్వరం రావడం తీవ్రమైన చెమటలు వచ్చి జ్వరం వచ్చి తగ్గిపోవడం జరుగుతుందని తెలిపారు. పై లక్షణాలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని, నిల్వ ఉన్నచోట వాడిన వేస్ట్ ఆయిల్ చల్లాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని నీటి నిలువలు ఉంటే తగ్గించాలని సెప్టెక్ ట్యాంకు గాలి గొట్టాల కుమాఎక్‌లు బిగించాలని పనికిరాని పాత కూలర్లు, టైర్లు, డ్రమ్ములు, కొబ్బరిచిప్పలు, పగిలిన కుండలు తీసివేయాలని కోరారు. అన్ని ఇండ్లకు స్ప్రే చేయించాలని సబ్ యూనిట్ ఆఫీసర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డా. అరుణ్‌కుమార్, డా. జ్యోతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, అజయ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్‌లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడమే లక్ష్యం

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి రూ.200 కోట్లు మంజూరు..**

**లబ్దిదారులకు 43 చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో క్యాంటీన్ ప్రారంభం**



*భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త*

పేద, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష  ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మన భూపాలపల్లికి అవకాశం లభించింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి రూ.200 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ, ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ స్కూల్ మంజూరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుందని అన్నారు. కాగా, రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, అందులో విద్యా బోధన చేసే ఉపాధ్యాయులకు కూడా అక్కడే వసతి కల్పించడానికి గృహ సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. విద్యార్థులకు అన్ని వసతులతో పాటు సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్యా బోధన చేయడానికి డిజైన్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ సభ్యులు దబ్బేట రమేష్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానం చేశారు. లబ్దిదారులకు చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 43 మంది కల్యాణలక్ష్మీ  ్మ, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.43,04,988/ విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్షి  ్మ పథకం గొప్ప వరం అని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్షి  ్మ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని అన్నారు. క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సా ర్..భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో భూపాలపల్లి పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకుల సౌకర్యార్థం నాణ్యమైన భోజనం అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఈ తరహా క్యాంటీన్ లను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగా మహిళలకు ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంటీన్ లో అల్పాహారం చేశారు.

## అగ్రవర్ణాల లబ్ధి కోసమే మహిళా బిల్లు

*భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త*



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళలకు 33 శాతం బిల్లు అగ్రవర్ణాల మహిళలు లబ్ధి పొందేందుకే తీసుకొచ్చారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. స్త్రీ లేనిదే సృష్టి లేదని..ఏ రంగంలోనైనా స్త్రీలు ముందు వరుసలో ఉన్నారని చెప్పారు. మహిళా సాధికారత సాధించాలంటే..మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళా సబ్ కోటా పెట్టాలని, ఉద్యమానికి బీసీ మహిళలంతా సమ్మక్కసారలమ్మ, రాణి రుద్రమదేవిలు, చాకలి ఐలమ్మగా తయారు కావాలని మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.

## కార్మికులకు ద్రోహం తలపెట్టిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు

*భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త*

బాతాల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టి ఎస్ యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామెర. గట్టయ్య మాట్లాడుతూ కోట్లాది రూపాయలు మన సొంత ఖర్చులతో మన ఎక్స్ప్లోరేషన్ డిపార్ట్మెంట్ అనేక వ్యాయ ప్రయాసలకు ఓర్చి బొగ్గు బ్లాక్ లను గుర్తించిందని. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ గనుల పాలసీ చట్టం తీసుకొచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న అనేక బొగ్గు బ్లాకులు వేలం ప్రక్రియలోకి పోయాయి. సింగరేణి బ్లాకులపై కూడా వేలంలో పాల్గొనాలని వత్తిడి తీసుకొచ్చారు. కానీ కేంద్ర ప్రభుత్వ సింగరేణి బ్లాక్ సింగరేణికే చెందాలని ప్రభుత్వం కూడా సపోర్ట్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఆందోళనలు నిర్వహించాయి. దీని ఫలితంగా కొంతకాలంగా సింగరేణి బ్లాకుల వేలం ప్రక్రియ స్తబ్దతగా ఉంది. ఈ సమయంలోనే సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకత్వంలో హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం గనులపై ఆందోళనలు నిర్వహించిందని అన్నారు. సింగరేణి బ్లాకులు సింగరేణికే చెందాలని ఐ ఎన్ టి యు సి మరియు ఏఐటియుసి కూడా ఆందోళనలు నిర్వహించాయి. ఇవాళ వారి విధానాన్ని మార్చుకొని సింగరేణి కూడా వేలంలో పాల్గొనాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఏఐటీయూసీ ఐఎన్టియుసి ఈ రెండు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు మెమోరాండం ఇవ్వడం పత్రికల్లో చూస్తున్నాము దీనిని టి యస్ యూఎస్ కార్మిక సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నాము. కార్మికుల ఆశల్ని ఆకాంక్షలకు భిన్నంగా తమ పాలసీలను మార్చుకొని. ప్రభుత్వాన్ని ఎందుకు అభ్యర్థిస్తున్నారో సింగరేణి కార్మిక వర్గానికి తెలపాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి అండగా ఉండాలని అడగాల్సింది పోయి సింగరేణి బ్లాకులను వేలంలో పెట్టాలని మనం పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయటం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. మన బ్లాకులు మనకే చెందాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పోరాటాలకు సింగరేణి కార్మికులు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిస్తున్నాము.ఈ సమావేశంలో టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం నాయకులుదాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాదరెడ్డి , నామాల శ్రీనివాస్, రాళ్లబండి బాబు, ఈరెంటి శ్రీధర్ , జయశంకర్, సాజిద్ , కే నరసింహారెడ్డి, సలీం, లక్షీ  ్మనారాయణ పాల్గొన్నారు.



## క్లాసికల్ బేసిక్ డాన్స్‌లో బిట్స్ విద్యార్థుల ప్రతిభ

*భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త*



స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లోని విద్యార్థులు ఖిరెన్ స్టార్ డాన్స్ అకాడమీ జయశంకర్ భూపాలపల్లిఖి వారు నిర్వహించిన క్లాసికల్ బేసిక్ కాంపిటీషన్ లో జూనియర్ మరియు సీనియర్ విభాగంలో బిట్స్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. జూనియర్ విభాగంలో ఒకటవ తరగతి చదువుతున్న యు.వినిషా రెండవ స్థానం మరియు మూడవ తరగతి చదువుతున్న యం.గీతిక మూడో స్థానంలో నిలిచారు. అలాగే సీనియర్ విభాగంలో నాలుగవ తరగతి చదువుతున్న ఎ. శ్రీక్షి  త ఏడవ స్థానంలో నిలిచింది. గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ ను అందించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వాళ్లలో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ప్రతి ఒక్కరూ వారికి నచ్చిన విభాగాలను ఎంచుకొని ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. అలాగే గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులను అభినందిస్తూ, విద్యార్థులకు సహకరించినందుకు గాను ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సామూహిక కోటిగోటి తలంబ్రాలు తయారీ

*భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త*



భద్రాచలం సీతారామ చంద్రస్వామి ఆలయంలో జరిగే కళ్యాణ మహోత్సవం కు భూపాలపల్లి పట్టణంలో చెందిన సింగరేణి మహిళలు కోటిగోటి తలంబ్రాలను సామూహికంగా తయారు చేయడం జరిగింది. రత్నం భాగ్యలక్షి  ్మ ,కళావతి ,లక్షి  ్మ ,పద్మ భాగ్య విజయ, మంజుల

## ఎస్ఆర్ డిజి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

*భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త*



స్థానిక భూపాలపల్లి ఎస్ఆర్ డిజి పాఠశాలలో కిండర్ గార్డెన్ విద్య పూర్తి చేసిన విద్యార్థులను ప్రాథమిక విద్యాభ్యాసానికి ప్రవేశాన్ని కల్పిస్తూ ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ దిండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ చిన్న పిల్లలకి కల్మషం లేని భావజాలం ఉంటుందని మనం ఇప్పుడు వారి మనసులో నాటిన చదువు బీజాలు మంచి నడవడిక వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని చిన్నపిల్లల్లో విద్య పట్ల మక్కువ కలిగే విధంగా పాఠాలు బోధించే ఉపాధ్యాయినీల పాత్ర కొనియాడ దగినదని పేర్కొన్నారు పిల్లలకు చిన్ననాటి నుండే మానవ సంబంధాల విలువలను తెలియజేయాలని పెద్దలను గౌరవించే విధంగా తయారు చేయాలని పేర్కొన్నారు ఇటు తల్లిదండ్రులు అటు ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేసే విధంగా వారిని తయారు చేయాల్సిన బాధ్యత ఇరువురి పై ఉందని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

*చిట్యాల, మార్చి 11 ప్రభాతవార్త :*



మండలంలోని కైలా పూర్ గ్రామ శివారు శాంతినగర్ కు చెందిన రైతు మోత్కూరి కుమారస్వామి (35) చేసిన అప్పులు తీర్చలేక మానసిక వేదనకు గురై క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మోతుకూరి కుమారస్వామి తనకు గల మూడు ఎకరాల భూమిలో మిర్చి, పత్తిని సాగు చేశాడు. గత ఏడాదిగా పంట దిగుబడి రాక , చేసినా అప్పులు తీర్చలేక మానసిక వేదనకు గురై పంట చేను వద్ద క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. మృతుడి తండ్రి మోతుకూరి సారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సెకండ్ ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. కాగా మృతుడికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై హర్షం

*మహబూబాబాద్ టౌన్,మార్చి11,ప్రభాతవార్త:* కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై రాష్ట్రంలో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. మంగళవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి అద్దంకి దయాకర్‌ను టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌తో కలసి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా ఎస్సీ కేటగిరిలో అద్దంకి దయాకర్, ఎస్టి కేటగిరిలో శంకర్‌నాయక్, ఒబిసి కేటగిరిలో విజయశాంతిని ఎంపిక చేయడం వలన అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరిగినట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో జరిగిన కులగణనలో బిసిలకు విద్య, వైద్య, ఉద్యోగ, శాసనసభ, శాసనమండలి, పార్లమెంట్‌లలో కూడా 42శాతం కేటాయించే విధంగా కాంగ్రెస్ పార్టీ బిసిల పక్షాన ఉంటుందని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందనడానికి నిదర్శనమే అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్‌లకు టికెట్‌లు కేటాయించడమే అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడి విజయతీరాలకు చేర్చాలన్నారు. ఆయన వెంట ఒబిసి సెల్ పట్టణ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్ ఉన్నారు.



## విద్యుత్ పునరుద్ధరణ పనులు ప్రారంభం

**-విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జె.నరేష్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి11,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులందరికి అంతరాయాలు తగ్గించడానికి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టడానికి ఎమర్జెన్సీ రిస్టోర్ టీంలను ఏరాప్టుఉ చేసినట్లు విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జె.నరేష్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాలు సాంకేతికంగా విద్యుత్ సమస్యల వలన ఏర్పడే అంతరాయాలను తగ్గించడానికి బ్రేక్ డౌన్ టీంలను ఏర్పాటు చేసుకున్నామని ఈఆర్‌టిల ద్వారా జిపిఆర్‌ఎస్ లోకేషన్ పరంగా వేగంగా వెళ్లి పరిష్కరించేందుకు ఎంతగానో ఈ ఆర్‌టి వాహనాలను ఉపయోపడుతున్నాయని తెలిపారు. ఇందులో సంబందిత మెటీరియల్ అనగా థర్మో విజన్ కెమెరాలు, రంపాలు, టార్చ్‌లైట్లు, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుల్స్ ఉంటాయన్నారు. ఈ బ్రేక్ డౌన్ టీంలో ఆరుగురు సబ్యులు ఉంటారని 24గంటలు అందుబాటులో ఉంటారని వివరించారు. అంబులెన్స్ తరహాలో వెంటనే లోకేషన్‌కు చేరుకొని సరఫరాను త్వరితగతిన పునరుద్దరించడానికి దోహదపడుతుందని వివరించారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందజేయడానికి ఆహర్నిశలు కృషిచేస్తున్నామని, దానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత

*బయ్యారం,మార్చి11,ప్రభాతవార్త:*

బయ్యారం మండలకేంద్రంలో ఇల్లందు-మహబూబాబాద్ మెయిన్‌రోడ్డులో బయ్యారం ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలసి వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు



అనుమానాస్పదంగా కనిపించడంతో వెంటనే వారిని పట్టుకొని తనిఖీ చేయగా సుమారు రూ.10లక్షల విలువైన 20కిలోల ఎండుగంజాయి లభ్యమైనట్లు తెలిపారు. గంజాయి సరఫరా చేసే ఒడిశా రాష్ట్రానికి చెందిన సంతోష్‌నాయక్, అర్జున్‌దాస్‌లను అదుపులోకి తీసుకొని గంజాయిని సీజ్‌చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వారి వెంట పోలీస్ సిబ్బంది పాపారావు, యాకుబ్, సురేష్, పాషా పాల్గొన్నారు.

## సొంత అన్నపై బీర్ సీసాతో గొంతులో దాడి

**ఇంటి స్థలంలో చోటుచేసుకున్న ఘటన**

**హత్య కేసులో నిందుతునికీ జిల్లా జడ్జి జీవిత ఖైదు విధింపు**

*కాటారం, మార్చి 11, ప్రభాతవార్త*



కాటారం మండలం గంగారం గ్రామములో మారుపాక అశోక్ మరియు అన్నదమ్ములు వీరికి వారి స్వగ్రామంలో ఇంటిస్థలం ఉండగా నిందితుడు మరియు అతని అన్న మారుపాక నాగరాజుమృతుడు మరియు అతని తల్లి మారుపాక శంకరమ్మ సమానంగా పంచుకున్నట్లు తెలిపారు. అట్టి స్థలంలో తన వాటాకు వచ్చిన స్థలంలో మృతుడు మారుపాక నాగరాజు చిన్న ఇల్లు నిర్మించుకున్నట్లు తెలిపారు. నిందితుడు మారుపాక అశోక్ త్రాగుడుకు అలవాటుపడి తన వాటాకు వచ్చిన భూమిని అమ్ముకొని ఖర్చు చేసుకున్నట్లు తెలిపారు. అప్పటి నుండి అశోక్ తన అన్నను అతను కట్టుకున్న ఇంటిలో వాటా వస్తుందని అతనిని ఇబ్బందులకు గురిచేస్తూ చంపుతానని బెదిరించగా అతను గ్రామము నుండి కుటుంబంతో సహా వెళ్ళిపోయి వేరే గ్రామంలో బతుకుతున్నట్లు తెలిపారు. 2019 సంవత్సరం మే నెలలో 10న ఎంపీటీసీ ఎలక్షన్ లో ఓటు వేయడానికి తన ఊరు గంగారం రాగా నిందితుడు ఇంటి స్థలం విషయంలో తన అన్నతో గొడవపడి ఖాళీ బీరు బాటిల్ పగులగొట్టి తన అన్న గొంతులో పొడవగా చనిపోయినట్లు తెలిపారు. మృతుని భార్య మారుపాక సరిత కాటారం పోలీస్ స్టేషన్ లో ధరఖాస్తు ఇవ్వగా అప్పటి కాటారం ఎస్ హెచ్ ఓ గా ఉన్న హెడ్ కానిస్టేబుల్ మహేందర్ నిందితునిపై హత్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి అప్పటి కాటారం సీఐ కాగితోజు శివప్రసాద్ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. తదుపరి సీఐ వచ్చిన బానోత్ హతీరామ్ దర్యాప్తు పూర్తి చేసి సరియైన సాక్ష్యాదారాలతో కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేసినట్లు తెలిపారు కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించి కోర్ట్ లైజన్ ఆఫీసర్ ఏ ఎస్సై గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్లు కే. రమేష్ మరియు కే. వినోద్ లు సాక్షులను సరిమైన సమయంలో కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. నిందితునిపై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు నిందితునికి జీవిత ఖైదు మరియు పదివేల రూపాయలు జరిమాన విదిస్తూ తీర్పు ఇచ్చినట్లు వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కాటారం డీఎ స్పీ రాంమోహన్ రెడ్డి, కాటారం సీఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై అభినవ్ మరియు అప్పటి దర్యాప్తు అధికారులను భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అభినందించినారు.

# కంప్యూటర్ శిక్షణ శిబిరం

*పర్వతగిరి, మార్చి 11, ప్రభాతవార్త* పర్వతగిరి మండల మహిళలకు, విద్యార్థులకు వేసవి సెలవులలో ఆర్‌డిఎఫ్ వనిత అచ్యుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో కంప్యూటర్‌పై అవగాహన మరియు టాలీలో శిక్షణ ఇవ్వబడునని ఆర్‌డిఎఫ్ వనిత అచ్చుతాపాయ్ విద్యాలయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ తెలిపారు. కోర్సు వ్యవధి 45 రోజులు, కోర్సు ప్రారంభం మార్చి 20,2025 ప్రతి రోజు రెండు గంటల సమయం. 24గంట ఇంటర్నెట్ సదుపాయం, 1గంట క్లాస్ మరియు 1గంట ప్రాక్టీస్ ఉంటుందన్నారు. ఆసక్తి గల మహిళలు, గృహిణీలు, విద్యార్థులు కళాశాలకు విచ్చేసి మీ పేరుని నమోదు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు. 9490379775, 9494921759 సంప్రదించాల్సిందిగా కోరారు.





## వీరభద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

*కురవి,మార్చి11,ప్రభాతవార్త:*



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని మంగళవారం ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాదించిన శ్రీపాల్‌రెడ్డి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కురవి ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణలు స్వాగతం పలికారు. ఈ మేరకు ఆలయ సాంప్రదాయం ప్రకారం వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా తన గెలుపుకు సహకరించిన ఉపాధ్యాయులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో విద్యారంగ సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఆయన వెంట పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉన్నారు.

## మరిపెడ మున్సిపాలిటిలో పన్నులు తగ్గించాలి

*మరిపెడ,మార్చి11,ప్రభాతవార్త:* మరిపెడ మున్సిపాలిటిలో ఇంటికో పన్ను చొప్పున రకరకాలుగా ఆస్తి పన్నులు వసూలు చేస్తున్నారని మున్సిపాలిటి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మున్సిపాలిటికేంద్రంలోని వాసవిక్లబ్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటిలో ఆస్తిపన్ను పదిరెట్లు రెట్టింపుగా నిర్ణయించారని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్, తొర్రూరు, డోర్నకల్ మున్సిపాలిటిలో లేని పన్నులను మరిపెడ మున్సిపాలిటిలో అత్యధికంగా వసూలు చేస్తున్నారని వాపోయారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో, తొర్రూరు డివిజన్ కేంద్రంలో లేని ఆస్తులు మరిపెడలో ఏమి ఎక్కువ ఉన్నాయని ఆస్తిపన్నులు వసూలు చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. ఈ హెచ్చుతగ్గులను సవరణలు చేసి మరల ఆస్తి పన్ను విదించాలన్నారు. ఈ సవరణ జరిగేంత వరకు పాత ఇంటిపన్నులను వసూలు చేయాలని డిమాండ్ చేశారు. అదరికి ఒకే విధమైన పన్నులు విదించాలన్నారు. మున్సిపల్ అధికారులను ఎన్నోసార్లు విన్నవించినా అడిగిన వారిపై కక్ష్యపూరితంగా వ్యవహరించి పన్నులు చెల్లించాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా హాళ్లు నడిచేవాటికి తక్కువ పన్ను, మూతపడిన వారికి ఎక్కువ పన్ను వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారుల తీరుమార్చుకొని ఇతర మున్సిపాలిటిలతో సమానంగా పన్నులు వసూలు చేయాలని లేనిపక్షంలో మున్సిపాలిటి ప్రజలందరం ఏకమై కార్యాలయం ఎదుట ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, భద్రయ్య, రాకేష్, నాగరాజు, సురేష్, మధు, రమేష్, శ్రీనివాస్, మురళి, వెంకన్న, శ్రీనివాస్, లింగయ్య, ఉపేందర్, సురేష్, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, వీరన్న, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నర్సింహులపేట,మార్చి 11,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఇంధ్రకీలాద్రి పర్వతంపై వెలిసిన శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమై మార్చి 16 వరకు,చిన్నతిరుపతిగా పేరుగాంచిన ఈ ఆలయంలో వెంకటేశ్వరస్వామి కళ్యాణం వేదపండితులచే వైభోవంగా నిర్వహించబడనున్నట్లు ఆలయ కార్యనిర్వాహాక అధికారి కె వేణుగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేడు 12తేది నుండి 16వ తేది వరకు నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో బాగంగా నేడు రాత్రి 8గంటలకు తలక్కంతో 13న బిందుతీర్ధం,ప్రభోదిత ప్రబంధ సేవాకాలం పరమపతోత్సవం తీర్ధ ప్రసాదం గోష్టి 14న వెంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవం పుణ్యవచనం, అంకురార్పణ బేరిపూజ దేవతరాహానం ,హక్షమ బలిహారణం 16న పూరహుతి ద్వజపటం ఉద్వాసన పుష్పయోగం ఏకాంతసేవతో ఉత్సవాలు ముగింపు జరుగుతుందని, ఈ ఉత్సవాలకు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు,వేలాధిగా వచ్చే భక్తుల సౌకర్యార్థం



హైద్రబాద్, సూర్యపేట, మాహాబూబాబాద్, తొర్రూరు,నర్సంపేట,జనగామ పట్టణాల నుండి బస్సుల సౌకర్యం కలదని తెలిపారు.

**ఆలయ విశిష్టత,పూర్వచరిత్ర** : పురాణగాద ప్రకారం ఒకరోజు సంధ్యాసమయంలో కొంతమంది పశువుల కాపరులు చూస్తుండగా సుమారు 8 ఏండ్ల వయస్సున్న బాలుడు దిగంబరంగా ఇంధ్రకీలాద్రీ పర్వతంపైకి పరుగెత్తికెళ్ళి అదృశ్యమయ్యాడు.అంతలోనే కారుచీకట్లు కమ్ముకోవడంతో పశువుల కాపారులు గ్రామానికి వెళ్ళి గ్రామస్థులకు జరిగిన విషయాన్ని తెలిపారు.అదేరోజు రాత్రి గ్రామంలో ఓవిచిత్రం జరిగింది.చిన్నపిల్లలు ఎవ్వరు పాలుతాగకపోవడం, చెట్లు ఊగకుండా ప్రకృతిఅంతా స్థబించడం,నిద్రలో ఉన్నవారు కలువరపాటు, భయందోళన చెందడం ,ప్రజలంతా తాళలేక భూమిని పట్టుకున్నట్లు వేయ్యి ఏనుగులు ఒకేసారి గ్రామంపై పడినట్లు వింత జరిగిందని పూర్వీకులు చెప్తున్నారు. ఇంధ్రకీలాద్రీ పర్వతంపై నుండి దిగంబర బాలుడు పరిగెత్తిన మార్గంగుండా రబ్బరుబంతుల మాదిరిగా సుమారు 3కిలో మీటర్ల వరకు విస్తరించినట్టుగా విచిత్రగాద ప్రచారంలో ఉంది.ఐతే నాడు వచ్చిన శబ్దాలకు చుట్టుప్రక్కలు ప్రజలు వేలాధిగా అక్కడికి తరలివచ్చి తర్జనభర్జన పడుతున్న సమయంలో వెంకటేశ్వరస్వామి మహిమతో అక్కడే ఉన్న బాలికపై పూనకం వచ్చి తాను సర్పాకారంలో స్వయంశక్తి స్వరూపుడిగా భక్తులను తరింపచేయడానికి అవతరించడాడని భక్తులకు తమ అంతర్యాన్ని తెలియచేసినట్లు పురాణగాద ప్రాచుర్యంలో ఉంది.కాల క్రమేనా చిన్నతిరుపతిగా మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి పిలువబడుతుండడం విశేషం.




## మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు,మార్చి 11,ప్రభాతవార్త



పురుషుల కంటే తక్కువ కాకుండా మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకోవడం గర్వకారణం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.పాలకుర్తి మంగళవారం వేట ఫౌండర్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారిత లక్ష్యంగా మహిళల కోసం అభయహస్తం,ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు మరిన్ని ప్రోత్సాహలు అందేవిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.అదే విధంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఉమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించి మహిళలను ప్రోత్సాహించడం జరుగుంతుందని తెలిపారు.మహిళల సంక్షేమం కొరకు అనేక ప్రథకాలను ప్రవేశ పెట్టి మహిళల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఇలాంటి కార్యక్రమాలతో మహిళల స్ఫూర్తిని పెంచి సమాజంలో మార్పును తీసుకొచ్చేలా కార్యక్రమాలు ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా విద్య,వైద్య,క్రీడ,రాజకీయ సేవా రంగాలల్లోని మహిళలకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,వేట సభ్యులు,మహిళ సంఘాలు, నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షకు 358మంది విద్యార్థులు

నెల్లికుదురు,మార్చి 11, ప్రభాతవార్త



మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలలకు చెందిన 358మంది విద్యార్ధులు ఈ నెల 21నుండి నిర్వహించబోయే 10వ తరగతి కామన్ వార్షిక పరీక్ష రాయడానికి వీలుగా అన్ని మౌళిక వసతులతో కూడిన ఏర్పాట్లు చేస్తునట్లు స్థానిక ఎంఈఓ రామదాసు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...మండల కేంద్రంలోని 2 పరీక్షా కేంద్రాలైన ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలిస్తూ,సంబందిత ఎచ్ఎంలను అడిగి తెలుసుకుంటూ,కావల్సిన సౌకర్యాలను గుర్తించి,ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌళిక వసతులను కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం జీవన్కుమార్లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల పరిశీలన

చిన్నగూడూరు,మార్చి11,ప్రభాతవార్త



మండలంలోని తుమ్మలచెరువు తండా, ఉగ్గంపల్లి శివారులోని వరి పంట పొలాలను మండల తహశీల్దారు మహబూబ్అలీ, మండల వ్యవసాయ అధికారి భాస్కర్, ఎఈవో పవన్ కళ్యాణ్లను మంగళవారం పరిశీలించారు. వారం రోజుల పాటు పంట పొలాలకు సరిపోయే నీళ్ల వస్తాయని ఇరిగేషన్ అధికారి తెలిపారు. అదేవిధంగా 10గ్రాముల యూరియా, లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని, ఆరుతడి విధంగా నీరు అందించాలని రైతులకు తెలిపారు.

## నీటి వనరులను ఉపయోగించుకోవాలి

ఇనుగుర్తి,మార్చి 11, ప్రభాతవార్త

యాసంగి పంటలు చివరి దశలో ఉన్నందున సమీపంలోని నీటి వనరులను ఉపయోగించుకుని పంటలు రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఇంచార్జీ తహాశీల్దార్ దామోదర్,ఎంఏఓ మహేందర్ తెలిపారు.మంగళవారం మండలంలోని పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి,నీరు అందక ఎండిపోతున్న మొక్కజొన్న,వరి రైతులకు చుట్టుపక్కల ఉన్న నీటి వనరులను పైపుల ద్వారనీరు వృధా కాకుండా నీటిని ఉపయోగించుకోవాలని సూచనలు అందచేశారు. అర్ఐ నర్సింహారావు,ఏఈఓ బాస్కర్,రైతులు యాకుబ్రెడ్డి పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో రైతు భరోసాను అందించాలి

నెల్లికుదురు,మార్చి 11, ప్రభాతవార్త



రైతు భరోసాను పూర్తిస్థాయిలో అందించడంతోపాటు మహిళలకు ఆత్మీయ భరోసాను అందించాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.మహిళలకు రూ.25వందలు,మహాలక్ష్మి పథకంలో బాగంగా ఆతీయ భరోసా రూ.12వేలు ఇస్తామని చెప్పి సంవత్సరమైనప్పటికి నేటి వరకు అమలు చేయకపోవడం రైతులను,మహిళలను మోసం చేయడమే అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని లేనియెడల పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, తోట నర్సయ్య,బత్తిని వెంకన్న,బిక్షపతి,పుల్లయ్య,తోట శ్రీను,ఎల్లయ్య,యాకోబు,తోట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలుగా సుజాత

మహాముత్తారం, మార్చి 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ, పింగిలి జ్యోతి ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం అధ్యక్షురాలుగా ధరంసోత్ సుజాతని నియమించడం జరిగిందని మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ తూడి భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షురాలు హట్కర్ కవిత, ముక్ లోతు సంపూర్ణ, సుశీల సంగీత, రజిత, లలిత, లౌడియా లక్ష్మి, పాడియా లక్ష్మి, ముక్కులోతు సమ్మక్క, శ్రీనివాస్ నాయక్, బోడ బాలు నాయక్, పాల్గొన్నారు.



## నేషనల్ మీన్స్మెరిట్ స్కాలర్షిప్కు విద్యార్థిని

చిన్నగూడూరు,మార్చి11,ప్రభాతవార్త

జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ మెరిట్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్-2024 పరీక్షలో చిన్నగూడూరు ప్రభుత్వ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని మురారి తపతిగంగా ఎంపిక కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జ్ హెచ్.ఎం, ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని తపతి గంగా జాతీయ స్థాయిలో ఎంపికకావడం తమ పాఠశాలకు, మండలకేంద్రానికి గర్వకారణం అన్నారు. సదరు విద్యార్థినికి 9వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు ప్రతి ఏయెటా రూ.12వేల చొప్పున మొత్తం రూ.48వేలు విద్యార్థిని బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయన్నారు. మిగిలిన విద్యార్థులు కూడా పోటీ తత్వాన్ని పెంచుకొని విద్యార్థులు విజయాలు సాదించాలని చదువుకునే పాఠశాలకు గుర్తింపు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్.ఎం రెహమాన్, ఉపాధ్యాయ బృందం, చిన్నగూడూరు గ్రామస్థులు అభినందించారు.



## నేటి నుండి ఎంచగూడెంలో కొమ్మలమ్మ జాతర

*కొత్తగూడెం మర్చి 11 ప్రభాతవార్త*

గిరిజన తెగల ఆరాధ్య దేవత అయిన కొమ్మలమ్మ జాతర మండలంలోని ఎంచగూడెం గ్రామంలో ప్రతి సంవత్సరం హోలీ పున్నమి ముందు వచ్చు బుధ గురు శుక్ర వారం రోజులలో కొలుచు కుంటారు. అదేవిధంగా ఈ సంవత్సరము 2025 మార్చి 12 13 14 అనగా బుధ, గురు, శుక్రవారము రోజులలో జాతర వైభవంగా జరుగునని కొమ్మలమ్మ జాతర నివారణ కమిటీ తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, వారి తమ కోరికలను తీర్చుకొని కొమ్మలమ్మ తల్లి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ జాతర వాసం వారి వంశీయులు బండ గోత్ర తలపతులు ఆలూరి వంశీయులు వడ్డే గోత్రం వారు ప్రధాన వడ్డీలుగా యాల వంశీయులు వడ్డే గోత్రం వారు జలకపు వడ్డె గోత్రం వారు వడ్డీలుగా ఉంటూ జాతర నిర్వహిస్తామన్నారు. నేటి నుండి మెత్తి పానుపు ను సాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వాసం నాగయ్య ఇంటి నుండి తెచ్చుట. మధ్యాహ్నం 4 గంటలకు దేవతకు బెడం మీద ఎదురు ఈ ఆటకోడిని గోపాలపురం గ్రామానికి చెందిన వాసం వీరస్వామి చేతుల మీదుగా ఎదిరించి ముక్కుట.. సాయంత్రం ఆరు 30 నిమిషాలకు కొమ్మలమ్మ దేవత వద్దకు వచ్చుట బండ్లు తిరుగుట, దైవ దర్శనం జాగారాలు. గురువారం సాయంత్రం ఐదు గంటలకు కళ్యాణోత్సవం అగ్నిగుండాలు దాటుట భక్తులు ముక్కులు కానుకలు చెల్లించుట కేశఖండనాలు, శుక్రవారం తెల్లవారుజామున దేవతకు ఆహారం పెట్టుట తెల్లవారుజామున ఆరు గంటలకు తిరిగి దేవత వన ప్రవేశం చేయుట జరుగునని తలం నిర్వహణ కారులు ఎంచగూడెం గ్రామానికి చెందిన వాసం సమ్మయ్య తలపతి , సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆలూరి కృష్ణ పటేల్, గోపాలపురం గ్రామానికి చెందిన వాసం వీరస్వామి, వడ్డేలు పూజారులు కోనాపురం గ్రామానికి చెందిన ఆలూరి బుచ్చయ్య, ఆలూరి శ్రీను, సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆలూరు శీను, మంద్రాయి గూడెం గ్రామానికి చెందిన యాలం లక్ష్మయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని వారు తెలిపారు.

## ఎంబిబిఎస్ విద్యార్థికి ఎన్ఎఫ్హెచ్సి సహాయం

*కేసముద్రం, మార్చి 11,*

గిరిజన ఎంబిబిఎస్ విద్యార్థి విజయ్‌కు ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించింది. ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ దాత, తన తండ్రి జ్ఞాపకార్థం మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా రూ.15,000 లు ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సైంటిస్ట్ మోహన్ తెలిపారు. మర్రితండా జీపీ పరిధిలోని గొప్య తండాకు చెందిన విజయ్ ఆర్థిక ఇబ్బందులతో కాలేజీ ఫీజు, హాస్టల్ ఖర్చులు భరించలేక చదువు మధ్యలోనే ఆపేసాడు. అయితే, దాతల సహాయంతో విజయ్ ప్రస్తుతం మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఘనపూర్ లో ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతని విద్య ఆగకూడదనే లక్ష్యంతో ఫౌండేషన్ చేయూత అందించింది. ఎన్ని ఆటంకాలు వచ్చినా విద్యను కొనసాగిస్తూ మంచి భవిష్యత్ కోసం ముందుకు సాగాలని విజయ్‌కు ఫౌండేషన్ సభ్యులు సూచించారు. ఫౌండేషన్ గ్లోబల్ నెట్‌వర్క్ విజయ్‌కు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగాపనిచేయాలి

*రఘునాథపల్లి, మార్చి11 ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయ దుందుభి మోగించి కాంగ్రెస్ సత్తా చాటాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు., కోమల్ల,గోవర్ధనగిరి, కుర్చపల్లి, కోడూరు, రామన్నగూడెం, గబ్బెట గ్రామాలలో మంగళవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశాలలో వారు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాలన్నారు. అందులో భాగంగా ప్రతీ గ్రామంలో యువజన విభాగం, మహిళ కమిటీలు, సోషల్ మీడియా కమిటీలను ఎన్నుకోవాలని సూచించారు. ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనికోరారు. కార్యక్రమంలో కోళ్ల రవిగౌడ్, లింగాజి, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, బొల్లం అజయ్, మంద రమేష్, కావటీ భాస్కర్, బోనస్ క్రాంతి కుమార్ నీలం యువరాజు తదితరులు పాల్గొన్నారు.



## బేస్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో రాణించాలి

*కేసముద్రం, మార్చి 11, ప్రభాతవా*



బేస్ బాల్ క్రీడలో పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలని మరిన్ని పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ అన్నారు. ఇటీవల సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జరిగిన బేస్బాల్ సబ్ జూనియర్స్ పోటీల్లో కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయిలో రన్నర్స్ గా నిలవడం పట్ల పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. క్రీడలకు తాను ఎల్లవేళలా సహకారం అందిస్తానని జాతీయస్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ప్రోత్సాహకాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఖాళీ సమయంలో పాఠశాలలో బేస్బాల్ క్రీడ ప్రాక్టీస్ చేయాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రిన్సిపాల్ సూచించారు. క్రీడాభివృద్ధికి కృషి చేస్తూ పాఠశాల విద్యార్థులను జాతీయ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో బేస్బాల్ గ్లోవ్స్, బాల్ ను పాఠశాల విద్యార్థులకు అందించిన బేస్బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ ప్రభాకర్ ను ఈ సందర్భంగా అభినందించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బేస్బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, పాండురంగ దుర్గాప్రసాద్, పిడి లలిత,శ్రీదేవి, రమేష్, చంద్రమోహన్, వీరబాబు, పూర్ణచందర్, చంద్రశేఖర్, సోమయ్య, పార్థసారథి కృష్ణ విజయ కుమారి యాకయ్య, వీర ప్రకాష్, నాగరాజు ఫిలిప్, శ్వేత, రేఖ, సురేందర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు రెండు పంటలకు సాగునీరు అందిస్తాం

*కొత్తగూడ మార్చి 11 ప్రభాత వార్త*

గూడూరు , కొత్తగూడెం గంగారం ,బయ్యారం, గార్ల మండలాల ఏజెన్సీ ప్రాంతాల రైతాంగానికి రెండు పంటలకు సాగునీరు అందించడమే మా ధ్యేయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ వరంగల్ జిల్లా కానాపురం మండలం పాకాల చెరువు కు దేవాదుల ద్వారా నీరు వస్తుందని,అట్టనీరును లిఫ్ట్ ద్వారా కొత్తగూడ మండల మీదుగా గంగారం మండలంలోని, పుట్టల భూపతి గ్రామం సమీపంలో ఉన్న పంది పంపుల వాగు నుండి బయ్యారం చెరువుకు అక్కడి నుండి గార్ల మండలం లోని, ప్రజలందరికీ తాగు మరియు సాగునీటిని అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అయి మంత్రి పదవి పొందినప్పటికీ ఏజెన్సీ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించలేని దుస్థితి నెలకొందని, పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రజలను ఏమాత్రం పట్టించుకోని నాయకులు ఇప్పుడు కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ఈ ప్రాంతంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.




## స్వయం పరిపాలన దినోత్సవం

*బచ్చన్నపేట, మార్చి11 ప్రభాతవార్త :*



ఎంపీపీఎస్ పడమటి కేశవపూర్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించగా ఇందులో భాగంగా పాఠశాల హెచ్ఎంగా ఎర్రోళ్ల యమున, ఎంఈఓగా బలిజ మల్లికార్జున్ ఉపాధ్యాయులుగా మర్రిస్నేహా, గంధాల వైష్ణవి, భవ్యశ్రీ, ఝాన్సీ, ప్రణవి, సాయిస్ఫూర్తి, శ్రావ్య, నిమ్మ కార్తికేయరెడ్డి, హర్షవర్ధన్, మర్రి యశ్వంత్, చింతకాయల యశ్వంత్, దుర్గా నాయక్, ఎంఈఓ క్లర్క్‌గా లద్దునూరు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూకల ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు పి కరుణాకర్, బి.మహేష్ కుమార్, ఏ.అరుణ, జి.ప్రియాంక, ఆర్. మోనికలు పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ముదిరాజ్ సంఘరహాతన కమిటీ ఎన్నిక

*తరిగొప్పుల, మార్చి11 ప్రభాతవార్త :*

ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడుగా కలకుంట్ల పెద్ద రాజును, ఉపాధ్యక్షుడిగా పుప్పాల అయిలయ్యను సంఘం పెద్దల సమక్షంలో



మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని, నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మత్యశాఖ అధ్యక్షుడు చిలువేరు ఉప్పలయ్య, దండబోయిన రాములు, భాష బోయిన బాలరాజు, పండుగ కనకయ్య, సుంకరి ఉప్పలయ్య, చిలువేరు సంపత్, మహేందర్, సాంబరాజు, ఉప్పలయ్య, సదానందం, మెడల రాజు, బాల కొమురెల్లి, తరుణ్, ఉప్పలయ్య, కనకయ్య, కుల సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించిన మండల ఆర్యవైశ్యులు

*రఘునాథపల్లి, మార్చి11 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవానికి హైదరాబాదులో అరణ్య భవన్‌లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాతను కలిసారు. ఈసందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారమహోత్సవ కార్యక్రమనికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ళ ఉపేందర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి సోమేశ్వర్, పూర్వ రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్జి వీర వజ్రయ్య,రఘునాథపల్లి పట్టణ కార్యదర్శి పడకంటి రవిలు సుజాతను కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు.



# విద్యార్థులకు ఇంగ్లీష్ భాష నేర్పడమే లక్ష్యం

**ప్రపంచంలో సాంకేతికత చాలా వేగంగా దూసుకుపోతుంది**

**ప్రతి విద్యార్థి ఖచ్చితంగా ఇంగ్లీష్ భాషను నేర్చుకోవాలి**

**మంత్రి సీతక్క**



*గోవిందరావుపేట ప్రభాతవార్త*

విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్పడమే తమ లక్ష్యమని మంత్రి సీతక్క తెలిపారు. మండలంలో చల్వాయి గ్రామంలో ప్రాథమిక పాఠశాల యందు ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దిశా ఫౌండేషన్ వారి సెల్ఫ్ ఇంగ్లీష్ లర్న్ టూ రీడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి గౌరవ దనసరి అనసూయ సీతక్క విచ్చేసి ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల కోసం దిశా ఫౌండేషన్ వారు ప్రత్యేక ఇంగ్లీష్ భాషను నేర్పిస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి తరగతి గది నుండే ఇంగ్లీష్ భాషను నేర్చుకుని, సాంకేతిక రంగాల్లో రాణించాలని కోరారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం అని, ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు కూడా లేని ప్రాంతం ములుగు నియోజకవర్గం అని అన్నారు. ఇప్పటికే ప్రపంచం చాలా వేగంగా అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుంది అని, మన ములుగు జిల్లాలోని పేద విద్యార్థిని విద్యార్థులు కూడా భవిష్యత్తులో సాంకేతిక రంగాల్లో రాణించాలంటే ఖచ్చితంగా ఇంగ్లీష్ భాషను నేర్చుకోవాలని అందుకే దిశా ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ భాషను నేర్పడమే లక్ష్యంగా దిశా ఫౌండేషన్ ముందుకు సాగుతుందని అన్నారు. ఇప్పటికే దిశా ఫౌండేషన్ వారు 50 గ్రామాల్లోని ప్రభుత్వం పాఠశాలల్లో ఆంగ్ల భాషను నేర్పుతున్నదని, కావున విద్యార్థులు కూడా ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. పేద పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా శ్రద్ద చూపిస్తున్న జిల్లా కలెక్టర్ దివాకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే దిశా ఫౌండేషన్ సభ్యులను కూడా వారి సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మరియు తదితర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ

**- ప్రశాంతంగా కొనసాగుతున్న పరీక్షలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మార్చి11 ప్రభాతవార్త :*



ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో గల ఏబీవీ కళాశాలలో జరుగుతోన్న ఇంటర్ పరీక్షల తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రతీరూమ్ కు వెళ్లి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయలన్నారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బందితో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరంలో మందులను తనిఖీ చేశారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని, పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాల నిర్మూలన కృషి చేయాలి

**మానవ అక్రమణరవాణా అంశంపై అవగాహన కల్పించాలి**

**జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యాదేవి**

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 11 ప్రభాతవార్త:*



మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుము బిగించాలని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్యాదేవి అన్నారు మంగళవారం హనుమకొండ డిఆర్డిఏ సమావేశ మందిరంలో మండల స్థాయి సిబ్బంది (సీసీ, ఏపిఎం) లకు మానవ అక్రమ రవాణా అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా మూలాలను గుర్తించడం, ఇట్టి అంశాలపై ప్రతి కుటుంబ పరంగా ప్రతి సంఘం పరంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ద్వారా నిర్మూలించవచ్చని మానవ అక్రమ రవాణా ద్వారా లైంగిక దోపిడీ, అవయవదపిడి, శ్రామిక దోపిడీ, డ్రగ్స్ రవాణా, లాంటి అసాంఘిక కార్యక్రమాలపై తరచూ ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా మండల స్థాయి సిబ్బంది సీసీలు ఏపీఎం లతోపాటు గ్రామస్థాయిలో పనిచేస్తున్న వివోఏ లకు పిలుపునిచ్చారు. శిక్షణలో ట్రేనర్స్ ముఖ్య ఈశ్వర్ కిరణ్ కృష్ణమూర్తిలు మానవ అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, సంబంధిత చట్టాలు, మొదలగు అంశాలను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారులు మునిగాల దయాకర్, భవాని, అనిత సరిత వివిధ మండలాల ఏపీఎంలు వేణు సురేష్ మహేందర్ సీసీలు గోలి కొమురయ్య సుజాత పద్మ శారద శ్రీలత రమేష్ ఏకాంబరం కటయ్య తదితరు పాల్గొన్నారు.



# పసిపాప కిడ్నాప్ ముఠా అరెస్ట్

**- పసిపాపను తల్లి ఒడికి చేర్చిన జనగామ పోలీసులు**

*జనగామ టౌన్, మార్చి11 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో ఇటీవల కిడ్నాప్‌కు గురైన పదినెలల పసిపాప శివాని కేసును జనగామ పోలీసులు ఛేధించి సురక్షితంగా పాపను తల్లిదండ్రులకు అప్పగించారు. సంఘటనకు సంబంధించిన ముగ్గురు నిందితులు ఖమ్మం జిల్లా కొత్తగూడెంలోని అభిపురం రోడ్డుకుచెందిన పంతంగి సురేష్, గుంటూరు జిల్లా పిడుగురాళ్లకుచెందినప ఎంద్ర తిరుపతమ్మ ప్రేమలత, ఎన్‌టీఆర్ జిల్లా గొల్లపూడి గ్రామానికిచెందిన గరిక ముక్కు విజయలక్ష్మి స్వామిరాజ్‌లను విలేకరుల సమావేశంలో ఏసీపీ పండరి చేతన్ నితిన్ ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా ఏసీపీ పండరి చేతన్ నితిన్ మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్‌కు చెందిన రాంజుల్ రాజుక్-పార్వతి దంపతులు కొంతకాలంగా పిల్లలతో కలిసి జనగామ పట్టణంలో కూలీపనిచేసి జీవనం సాగిస్తున్నారని, వారికి నలుగురు సంతానం కాగా, గతనెల 25న రాంజుల్ రజాక్ నాల్గవ కుమార్తె శివానిని వారితోపాటు అక్కడే పనిచేస్తున్న స్వామిరాజ్-విజయలక్ష్మి అనే మరోజంట కిడ్నాప్ చేశారని తెలిపారు. నిందితులు పతంగి సురేష్ విజయవాడలో మేస్త్రి పనికి వెళ్ళగా అక్కడ తనకు పెండ్ల తిరుపతమ్మ (ప్రేమలత)తో



పరిచయమై వీరిద్దరు పెళ్ళి చేసుకొన్నారని, అదే సమయం లో వీరికి విజయవాడ కు చెందిన చంద్రమ్మ ఆనే ఆమెతో పరిచయం ఏర్పడగా అక్కడ వీరికి పసిపిల్లల కిడ్నాప్‌కు సంబదించిన విషయాలు తెలుసుకొని, అమ్మితే డబ్బులు సంపాదించవచ్చు అని వీరు అదేపని మీద వెతుకుతూ జనగామలో గల కళ్లెం రోడ్డు వైపున గల పీఎల్‌జీ కన్వెన్షన్‌లో పని చేసుకుంటూ అక్కడే నివాసం ఉంటూ వీరితో పాటు పక్కనే ఉంటున్న దిల్ రజాక్ కూతురు శివాని వయస్సు 10నెలలు నీ రోజు ఎత్తుకొని ఆడించేవారని, అలాగే రోజు తనతో పాటు బయటకి తీసుకెళ్లేవారని, రోజు లా గతనెల 25వ తేదీన భార్యాభర్తలు పథకం ప్రకారం మేస్త్రి అజయ్ కి చెందిన ఎపి36ఎవి 2790 బైక్‌పై ఇద్దరు కలిసి 10నెలలు పాపను తీసుకొని మార్కెట్‌కి వెళ్లి వస్తామని పాపను తీసుకొని వెళ్ళి తిరిగి రాకపోయేసరికి శివాని రాంజుల్ రజాక్ జనగామ చుట్టుపక్కల వెతికినా పాప ఆచూకీ తెలియకపోవడంతో ఈ విషయమై జనగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ సూచనల మేరకు ఏఎస్‌పీ పండరి చేతన్ నితిన్ పర్యవేక్షణలో జనగామ సీఐ పి.దామోదర్ రెడ్డి, ఎస్ఐ ఎన్.చెన్నకేశవులు జనగామ సిబ్బంది కిడ్నాప్ అయినపాప గురించి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం నమ్మదగిన సమాచారంతో పెంబర్తి క్రాస్ రోడ్ దగ్గర వాహనాల తనికి చేస్తుండగా నిందితులు ఒక బైకును పోలీసులను చూసి కొద్ది దూరం ఆపి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని పట్టుకొని విచారించగా వారు చేసిన నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పోలీసు నిందితుల వద్ద నుండి చిన్నపాప శివానీ తోపాటు ఒక బైకు, 3మొబైల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా, నిందుతురాలు గరిక ముక్కు విజయలక్ష్మి -స్వామి రాజ్ ని విచారించగ గతంలో నేర చరిత్ర ఉందని, గతంలో కోదాడ, మంగళగిరి పోలీసు స్టేషన్ ఏరియాలలో కూడా అరెస్టు అయి జైలు వెళ్ళి వచ్చిందని తెలిపింది. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు, క్రైమ్ కానిస్టేబుల్ కరుణాకర్, మహేందర్, అరవింద్, సల్మాన్‌లను స్టేషన్ సిబ్బందిని వరంగల్ సీపీ, డీసిపి రాజమహేంద్రనాయక్, ఎఎస్‌పీ పండరి చేతన్ నితిన్ ఐపిఎస్ అభినందించారు.

## జ్వరంతో బాధపడుతున్న వారికి మలేరియా రక్త పరీక్షలు చేయించాలి

**జిల్లా ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ ను మంగళవారం డిఎంఅండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు జయశంకర్ భూపాలపల్లి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ నిర్వహించారు. పి వోలు విధిగా పీహెచ్సీలు మరియు సబ్ సెంటర్ లను విజిట్ చేయాలి అన్నారు. మెడికల్ క్యాంపులు కండక్ట్ చేసి ట్రీట్మెంట్ అందించాలన్నారు. జ్వరముతో బాధపడువారి రక్త నమూనాలను సేకరించి మలేరియా పరీక్ష చేయాలని సూచించారు. వడి దెబ్బ భారీన పడకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. నిర్దేశించి నటువంటి తేదీలలో ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలు నిర్వహించాలన్నారు. సరస్వతి పుష్కరాలకు మెడికల్ క్యాంపుల ఆక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు ట్రీట్మెంట్ అందించాలన్నారు. ఎన్ సి డి క్యాంపులు నిర్వహించాలన్నారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల యొక్క పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పిఓ లు శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్, డెమో శ్రీదేవి, సూపర్వైజర్లు, సపోర్టింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.